సమగ్ర సమాచార పత్రిక
www.mudranews.in
# ముద్ర
హైదరాబాద్
ఆదివారం, 31.05.2026
www.mudranews.in | @mudranews
సంపుటి:13 సంచిక: 219
పేజీలు: 08 వెల: రూ. 5

## నైరుతి ఆగమనం
**లక్షద్వీప్‌కు చేరిన రుతుపవనాలు**

- 3,4 తేదీల్లో కేరళకు చేరే అవకాశం
- జూన్ ఒకటో తేదీ నుంచి ఏపీ, తెలంగాణలో వానలు
- వరుసగా మూడు రోజులు కురిసే అవకాశం

02



## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం



**మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

- మంత్రి పొన్నం ప్రభాకర్ భవిష్యవాణి చెప్తున్నారా!?
- మంత్రులకే స్పష్టత లేదు.. గందరగోళ లెక్కలు చెప్తున్నారు
- ఎరువుల కొరత సృష్టిస్తే ఖబర్దార్

03

## సైకోలో పెరుగుతున్న ఫ్రస్ట్రేషన్



- గొడ్డలి పార్టీపై చంద్రబాబు విమర్శలు
- సునీత పోరాటానికి చంద్రబాబు మద్దతు
- మహిళా బిల్లులతో రాజకీయాల్లో మార్పులు
- తెలంగాణ వ్యాఖ్యలపై బక్కనికి చంద్రబాబు హెచ్చరిక

04

## సీఎం జిల్లాల టూర్



**జూన్ 1నుంచి 5 వరకు రాష్ట్ర వ్యాప్త పర్యటనలు**

- 1న ఆదిలాబాద్ లో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం
- 3న కోహెడలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు భూమి పూజ
- 4న నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పనుల పరిశీలన
- 5న హైదరాబాద్ లో మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ

02



# గ్రేటర్ టార్గెట్
## రేవంత్ ఎన్టీఆర్ జపం

- టీడీపీ ఓట్ బ్యాంక్‌పై కాంగ్రెస్ గురి
- 40 డివిజన్లలో వీరి ఓట్లే హవా
- విగ్రహావిష్కరణ వెనక నిజం
- టీడీపీ ఓటు బ్యాంకు మళ్లేలా ప్రసంగం
- పాత పార్టీలో క్రేజ్ పెంచిన రేవంత్
- తెరపైకి తెలంగాణ సెంటిమెంటు..
- సెటిలర్ ఓటు, కొత్త రాజకీయ సమీకరణాలు

**ముద్ర, తెలంగాణ బ్యూరో:** రానున్న గ్రేటర్ ఎన్నికలపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం అధికార పార్టీ ముందున్న అతిపెద్ద సవాల్ గ్రేటర్ ఎన్నికలే. గత ఎన్నికల్లో కేవలం 2 స్థానాలలో కాంగ్రెస్ జెండా ఎగిరింది. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి నగరాన్ని పంచేసుకున్నాయి. కానీ, ఈసారి అధికారంలో ఉండటంతో గ్రేటర్ పీఠంపై జెండా ఎగురవేయడం అనివార్యంగానే మారింది. అందుకే సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ ఎత్తుగడలు ఎప్పుడూ ఒక దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా మారుతున్నాయి. తాజాగా అమీర్‌పేట మైత్రివనం వద్ద ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఉదంతం కేవలం ఒక విగ్రహావిష్కరణగా కాకుండా, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల కోసం ఆయన వేసిన భారీ రాజకీయ స్కెచ్‌గా విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉండి, గతంలో ఎన్టీఆర్ తో ఉన్న ఉన్న కాంగ్రెస్ వైరం చరిత్రను పక్కన పెట్టి రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ జపం చేయడం వెనుక బలమైన రాజకీయ కారణం ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆంధ్ర ప్రాంతం నుంచి వలస వచ్చిన వారు, స్థానికంగా ఉన్న తెలుగుదేశం సానుభూతిపరులు నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణలో టీడీపీ క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉండటంతో, ఆ పార్టీ కోర్ ఓట్ బ్యాంక్ అనాథగా మారింది. ఈ శూన్యాన్ని భర్తీ చేసి, ఆ ఓట్లను కాంగ్రెస్ ఖాతాలోకి మళ్లించడమే రేవంత్ అసలు లక్ష్యం.

**కలిసి వచ్చేనా.. ?**

సాధారణంగా తెలుగుదేశం సానుభూతిపరులు మొదటి నుంచీ కాంగ్రెస్ వ్యతిరేక భావజాలంతో పెరిగిన వారు. ఎన్టీఆర్ పెట్టిన కాంగ్రెస్ వ్యతిరేక పునాదులే వారి రాజకీయ సిద్ధాంతం. మరి అలాంటి వారు కాంగ్రెస్‌కు ఓటు వేయాలంటే, ఆ పార్టీలో తమకు నచ్చిన వ్యక్తి ఉండాలి. రేవంత్ రెడ్డి సరిగ్గా ఆ పల్స్‌ను పట్టుకున్నారు. తాను కాంగ్రెస్ సీఎం అయినప్పటికీ, తన రాజకీయ మూలాలు ఎన్టీఆర్ సిద్ధాంతాల్లోనే ఉన్నాయని, ఇప్పటికీ చంద్రబాబు పట్ల తనకు గౌరవం ఉందని పరోక్షంగా సంకేతాలిస్తున్నారు. చంద్రబాబును ఆయన ఎప్పుడూ వ్యక్తిగతంగా విమర్శించకపోవడం వెనుక ఉన్న అసలు కారణం ఇదే. మిగతా 02లో

## మూసీ బాధితులకు ఊరట
**ఇండ్ల నష్టం తగ్గించేలా పునరుజ్జీవనం ప్రాజెక్టులో మార్పులు**

- బఫర్ జోన్‌లోనే ల్యాండ్ స్కేపింగ్
- మూసీ ప్రాజెక్టుకు కొత్త డిజైన్
- నష్టం తగ్గించే కసరత్తు
- ఇళ్ల కూల్చివేతకు బ్రేక్?
- బాధితుల గోడు విన్న సర్కార్
- మూసీ ప్రాజెక్టులో యూటర్న్
- బఫర్ జోన్‌పై పునర్విమర్శ
- మూసీ తీరం.. ఇళ్లకు భరోసా

**ముద్ర, తెలంగాణ బ్యూరో :** హైదరాబాద్ రూపురేఖలను మార్చేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవనం, సుందరీకరణ ప్రాజెక్టులో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే గండిపేట్, రాజేంద్రనగర్ మండలాల్లోని పలు ప్రాంతాల్లోని వందలాది ఇండ్లను కూల్చివేయాల్సి వస్తోందని బాధితులు చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో.. ప్రజా ప్రయోజనాలను, బాధితుల గోడును ఆలకించిన ప్రభుత్వం ప్రస్తుతానికి ఇండ్ల నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జనావాసాలు, ఇండ్లు ఉన్న ప్రాంతాల్లో భారీ గ్రీనరీ, ఇతర వినోద కార్యక్రమాలకు సంబంధించిన పాత ప్రణాళికల్లో తగిన మార్పులు చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ పునరుజ్జీవన ప్రక్రియలో భాగంగా అసలు మూసీ రివర్ ఖచ్చితమైన హద్దులను తేల్చడం అత్యంత అవసరమని ప్రభుత్వం గుర్తించింది. నదికి సంబంధించిన మిగతా 02లో



## మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం
**వాడవాడలా కేక్ కటింగులు**



- వృద్ధులు, పేదలకు అన్నదానాలు, పండ్ల పంపిణీ
- వైద్యశిబిరాలు, రక్తదానాలు

03

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



- కాంగ్రెస్ కార్యకర్తలకు ఏఐసీసీ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ పిలుపు
- ఇందిరా భవన్‌లో సమీక్ష

03




## సోషల్ మీడియాను లైట్ తీసుకుంటే అంతే!
02

**నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమని రేవంత్ హెచ్చరిక**

- డిజిటల్ ప్రచారంలో వెనుకబడితే మళ్లీ నష్టమే
- బీఆర్ఎస్ దూకుడుకు చెక్ పెట్టాలని నేతలకు దిశానిర్దేశం
- గత తప్పిదాలు పునరావృతం కాకూడదని పార్టీకి హెచ్చరిక
- ప్రభుత్వ విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్ సూచన

## కట్నం కింద బైక్ కొనివ్వలేదని దారుణం



**భార్యను ఉరేసి చంపి, తానూ ఆత్మహత్య**

- అత్తింటివారిపై కోపంతో ఘటన
- సంగారెడ్డి జిల్లాలో ఘోరం
- బైక్ రగడతో చితికిన కాపురం
- పెళ్లయిన 11 నెలలకే దంపతుల కథ విషాదాంతం

03

## ఇతర రాష్ట్రాలకు అక్రమంగా సన్నబియ్యం



**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

- ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం వద్ద ప్రణాళిక లేదు
- మేం యాత్ర చేసే వరకూ ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం స్పందించలేదు

03

## బాల్క సుమన్ అరెస్ట్
**సింగరేణిపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో చర్యలు**


- తెలంగాణ భవన్ దగ్గర హైడ్రామా
- కఠిన కేసుల్లో అదుపులోకి
- కక్షసాధింపే అరెస్టు అన్న సుమన్
- సుమన్ అరెస్టుతో బీఆర్ఎస్ ఆగ్రహం

02



## ఫోర్బ్స్ జాబితాలో ఇద్దరు తెలుగు కుర్రాళ్లు
**ప్రయోగాశాలతో లారీ డ్రైవర్ కుమారుడికి ప్రపంచ ఖ్యాతి!**





**ముద్ర, తెలంగాణ బ్యూరో :** ఫోర్బ్స్ 30 అండర్ 30 ఆసియా 2026 జాబితాలో ఇద్దరు తెలుగు కుర్రాళ్లు మెరిశారు. ఆర్థిక అక్షరాస్యత, గ్రామీణ విద్య సాంకేతికతలో వినూత్న ముద్ర వేసి శివ గణేష్, మధులాష్ బాబు ఈ ఘనత సాధించారు. నిజానికి, వార్తలు చదివేటప్పుడు మనం చాలా అంకెలు చూస్తుంటాం. కానీ కొన్ని అంకెల వెనుక ఉన్నది తెలుగువారే అని తెలిస్తే చాలా ఆనందంగా ఉంటుంది. ఇప్పుడు అలాంటి ఇద్దరి కుర్రాళ్ల గురించి చూద్దాం. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫోర్బ్స్ 30 అండర్ 30 ఆసియా 2026 జాబితాలో చోటు సంపాదించుకున్నారు. వందల మందిని వెనక్కి నెట్టి ఇద్దరు తెలుగు యువకులు తమ స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఒకరు పిల్లలకు కామిక్స్ ద్వారా పైసా విలువ నేర్పుతుంటే, మరొకరు హైటెక్ ల్యాబ్‌నే బస్సు ఎక్కించి పల్లెటూళ్లకు తీసుకెళ్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శివ గణేష్ గద్దం, మధులాష్ బాబు క్రోవిడి ఈ గుర్తింపు పొందారు. శివ గణేష్ ఆర్థిక అక్షరాస్యత కల్పించడంలో ముద్ర వేయగా, మధులాష్ బాబు సోషల్ ఇంపాక్ట్ విభాగంలో దృష్టి ఆకర్షించారు. మిగతా 02లో

ఇదీ AI ముద్ర



సమగ్ర సమాచార పత్రిక

ముద్ర

ఆదివారం 31.05.2026

www.mudranews.in | @mudranews



## కెరీర్‌లో కనీస స్థిరత్వం సాధించండి




పెళ్లికి ముందు మీ నైపుణ్యాలకు తగిన ఉద్యోగం లేదా ఆదాయ వనరు ఉండేలా చూసుకోండి. సొంత సంపాదన ఆత్మవిశ్వాసాన్ని, నిర్ణయాధికారాన్ని పెంచుతుంది.

# గ్రేటర్ టార్గెట్

(మొదటి పేజీ తరువాయి)

**టీడీపీ క్యాడర్‌లో రేవంత్ క్రేజ్**

తెలంగాణలో టీడీపీ క్యాడర్ ఇప్పటికీ రేవంత్ రెడ్డిని మనవాడే అని భావిస్తుంది. ఇప్పుడు మైత్రివనం వంటి అత్యంత రద్దీ ప్రాంతంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా, అటు సెటిలర్లను, ఇటు టీడీపీ అభిమానులను రేవంత్ తన వైపు తిప్పుకున్నారు. మా పార్టీ నాయకుడు కాకపోయినా, మా దైవానికి గౌరవం ఇచ్చారు అనే భావనను టీడీపీ శ్రేణుల్లో కలిగించడంలో రేవంత్ నూటికి నూరు శాతం విజయం సాధించారు. ఎన్టీఆర్‌ను తెలుగు జాతి గర్వకారణం గా కీర్తిస్తూ, ఇటు తెలంగాణ వాదులను ఇబ్బంది పెట్టకుండానే అటు సెటిలర్ల మనసు గెలుచుకుంటున్నారు. దీనివల్ల గ్రేటర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వాడే సెంటిమెంట్ కార్డు ఇకపై పనిచేయదు. పైగా, ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ ఎక్కడని రేవంత్ ప్రశ్నించడం ద్వారా బీఆర్ఎస్ అధినేతను డిఫెన్స్‌లో పడేశారు.

గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ వ్యూహాలు అమలు చేస్తున్నారనే చర్చ సాగుతోంది. అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన ఎన్టీఆర్ సేవలను కొనియాడుతూ, కాంగ్రెస్‌కు టీడీపీ సానుభూతిపరుల మద్దతు పొందే ప్రయత్నం చేస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే నేటి ఇందిరమ్మ ఇళ్లకు పునాదిగా నిలిచిందని పేర్కొంటూ, ఆయన వారసత్వాన్ని కాంగ్రెస్ కూడా గౌరవిస్తోందని రేవంత్ తెలిపారు.

ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేసిన రేవంత్, ఎన్టీఆర్ రాజకీయంగా ఎంతోమందిని తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ఎన్టీఆర్‌ను గౌరవించడం ఏ ఒక్క పార్టీకి పరిమితం కాదని, తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడిగా అభివర్ణించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమం ద్వారా ఎన్టీఆర్ అభిమానులతో పాటు సెటిలర్ వర్గాలకు కూడా సానుకూల సంకేతాలు పంపే ప్రయత్నం చేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ–ఆంధ్ర భావోద్వేగాలు, ఎన్టీఆర్ వారసత్వం, ప్రొఫెసర్ నాగేశ్వర్–పవన్ కళ్యాణ్ వివాదం వంటి అంశాలు మళ్లీ రాజకీయ చర్చల్లోకి వచ్చాయి. హైదరాబాద్‌లో సెటిలర్ ఓటు కీలకంగా ఉండటంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తమతమ వ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి. కాంగ్రెస్ అభివృద్ధితో పాటు సెటిలర్ వర్గాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుండగా, బీజేపీ జాతీయత, పవన్ కళ్యాణ్ ప్రభావాన్ని వినియోగించుకోవాలని చూస్తోంది. బీఆర్ఎస్ మాత్రం తెలంగాణ ఉద్యమ వారసత్వాన్ని ప్రధాన అస్త్రంగా మార్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# బాల్క సుమన్ అరెస్ట్

ముద్ర, తెలంగాణ బ్యూరో :

రాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక మలుపు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను నాంపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు సమయంలో తెలంగాణ భవన్ కేంద్రంగా హైడ్రామా సాగింది. తీవ్ర ఉద్రిక్తత మధ్య ఆయన్ని నాంపల్లి పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. సింగరేణిని తగలబెట్టాలని, మిలిటెంట్ యాక్టివిటీ చేయాలని చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. దీంతో ఆయనపై పలు స్టేషన్స్‌లో కేసులు నమోదు అయ్యాయి. సింగరేణి బొగ్గు గని కార్మికుల సమావేశంలో బాల్క సుమన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఆయన అరెస్టుకు దారి తీశాయి. సింగరేణిని తగుల బెట్టండి... మిలిటెంట్ యాక్టివిటీ చేయాలి. డబ్బులు కావాలంటే ఆఫీస్‌లను తగలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కామెంట్స్‌పై ఆనంద్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా 326(g), 351(3), 353(1)(b), r/w 61(2)(a), BNS4 PDPPA వంటి కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మిలిటెంట్ వ్యాఖ్యలు చేసిన తర్వాత ఆయన అరెస్టు ఖాయమని ప్రచారం జరిగింది. దీంతో బాల్క సుమన్ గత మూడు రోజులుగా తెలంగాణ భవన్‌నే తన ఆవాసంగా మార్చుకున్నారు. ఆయన బయటకు రాగానే అరెస్టు చేయాలని పోలీసులు వ్యూహం రచించారు. భవన్ వెలుపల భారీగా పోలీసులు మోహరించారు. లోపల బీఆర్ఎస్ కార్యకర్తలు, లాయర్లు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీస్ గో బ్యాక్ అంటూ కార్యకర్తల నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్టు చేస్తారని బీఆర్ఎస్ లీగర్ సెల్ ప్రశ్నించగా, నాన్‌బెయిల్‌బుల్ కేసులు కాబట్టి నోటీసులు అవసరం లేదని పోలీసులు చెబుతున్నారు.

**ప్రశ్నిస్తున్నందుకే ఈ కుట్ర**

అరెస్టుకు కొద్ది నిమిషాల ముందు బాల్క సుమన్ మీడియా ముందు తన గళాన్ని గట్టిగానే వినిపించారు. ప్రభుత్వం చేస్తున్న మోసాలను, సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలను ప్రశ్నిస్తున్నందుకు తనపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తనపై 250కిపైగా కేసులు ఉన్నాయని, జైలుకు వెళ్లడం తనకు కొత్త కాదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి కుట్రపూరితంగా తనను జైలుకు పంపి పైశాచికానందం పొందాలని చూస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో వందల కోట్ల స్కాములు జరుగుతున్నాయని, వారసత్వ ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం మాట తప్పిందని ఆయన దుయ్యబట్టారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు అత్యంత కఠినమైనవి. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్తుల విధ్వంసానికి ప్రేరేపించడం వంటి సెక్షన్ల వల్ల పదేళ్ల వరకు శిక్ష పడే అవకాశం ఉందని సమాచారం. బీఆర్ఎస్ లాయర్లు మాత్రం ఇవన్నీ అక్రమ కేసులని, బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీల అమలు గురించి తాము గట్టిగా నిలదీస్తుంటే.. ఓర్చుకోలేని ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపిస్తోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను నొక్కేయాలని కాంగ్రెస్ చూస్తోందని ధ్వజమెత్తారు. గతంలో జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమంలోనూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తనపై ఇలాగే కక్షసాధింపు చర్యలకు పాల్పడిందని, ఉద్యమ సమయంలో తనపై ఏకంగా 226 అక్రమ కేసులు పెట్టారని సుమన్ గుర్తు చేశారు. ఉద్యమ కాలంలో సుమారు నాలుగు వేర్వేరు సందర్భాల్లో తనపై అప్పటి పోలీసులు దారుణంగా లాఠీఛార్జ్ చేశారని, విద్యార్థి నేతగా ఉన్న తన్ను చర్లపల్లి, చంచల్‌గూడ జైళ్లకు సైతం తరలించారని బాల్క సుమన్ ఆవేదన వ్యక్తం చేశారు. నాడు తెలంగాణ రాకుండా అడ్డుకున్న కాంగ్రెస్ శక్తులే.. నేడు మళ్లీ అధికారంలోకి వచ్చి తనను మానసికంగా, రాజకీయంగా వేధిస్తున్నాయని ఆరోపించారు. మొన్నటికి మొన్న క్యాతనపల్లి మున్సిపాలిటీని అక్రమ పద్ధతుల్లో దక్కించుకోవడానికి వీలుగా తనను జైలుకు పంపించారని విమర్శించారు. ఆ సమయంలో జైలులో తనకు కనీస వసతులు కూడా కల్పించకుండా అనేక ఇబ్బందులకు గురిచేశారన్నారు. తాను పదువుల్లో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షానే నిలబడతానని బాల్క సుమన్ స్పష్టం చేశారు. 2014లో పెద్దపల్లి లోక్‌సభ సభ్యుడిగా, 2018లో చెన్నూర్ శాసనసభ్యుడిగా ప్రజలు తనను గెలిపించారన్నారు. గత ఎన్ని కల్లో ఓడిపోయినప్పటికీ తాను ఎక్కడికీ పారిపోలేదని.. నిరంతరం ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉన్నానన్నారు. తాను అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి కలిసి కుట్రపూరితంగా తనను జైలు కు పంపించేందుకు ప్రణాళికలు వేశారన్నారు. సింగరేణి సంస్థలో కార్మికుల వారసత్వ ఉద్యో గాల రక్షణ గురించి, అక్కడ జరుగుతున్న అంతర్గత కుంభకోణాల గురించి తాను నిలదీసినందుకే ఈ రోజు తనను అరెస్ట్ చేశారన్నారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ క్యాడర్ భయపడదని ఆయన స్పష్టం చేశారు. సుమన్ అరెస్ట్ వార్త తెలియడంతో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు నిరసనలకు సిద్ధమవుతున్నాయి.

# మూసీ బాధితులకు ఊరట



(మొదటి పేజీ తరువాయి)

సరిహద్దు రాళ్లను పాతి తే తప్ప ఎక్కడ ఆక్రమణలు జరిగాయో, ఎక్క డ బఫర్ జోన్ ఉందో స్పష్టత రాదని అధికారు లు తేల్చారు. ఈ నేపథ్యంలో గండిపేట్ నుం చి గౌరెల్లి వరకు ఉన్న 55 కిలోమీటర్ల సుదీర్ఘ మార్గంలో నది హద్దులను గుర్తించి రాళ్లను పాతే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డిప్యూటీ సీఎం నేతృత్వంలో ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీని బాధితులు కలిసి తమ విన్నపాలను అందజేయడంతో ప్రభుత్వం ఈ సర్వే ప్రక్రియకు ప్రాధాన్యత ఇచ్చింది. ప్రస్తుతం రెవెన్యూ విభాగం, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో డిజిటల్ సర్వే నిర్వహిస్తున్నారు. 55 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఇప్పటివరకు 8 కిలోమీటర్ల మేర హద్దురాళ్లను ఏర్పాటు చేయడం పూర్తయిందని అధికారులు వెల్లడించారు. ఈ పనుల కోసం భూసేకరణ ఖర్చు కాకుండానే కేవలం నిర్మాణాల కోసమే దాదాపు రూ.6500 కోట్ల నుంచి రూ.7 వేల కోట్ల వరకు వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. మొదటి దశ పరిధిలోకి వచ్చే ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్లు, హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్ల మార్గాలపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ పరిధిలోనే ఉన్న మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్, కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ లాంటి ప్రతిష్టాత్మక నిర్మాణాలకు అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేయడం కలకలం రేపింది.

**బఫర్ ఏరియాలో అర్బన్ ల్యాండ్ స్కేపింగ్**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. మూసీ నదికి గుర్తించిన అధికారిక సరిహద్దు రాళ్ల నుంచి ఇరువైపులా 50 మీటర్ల వరకు ఉన్న ప్రాంతాన్ని బఫర్ జోన్‌గా పరిగణిస్తారు. ఈ 50 మీటర్ల బఫర్ ఏరియాలో నది జీవావరణాన్ని కాపాడటం, అర్బన్ ల్యాండ్ స్కేపింగ్ పనులు చేపట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. మూసీ నదిని మురుగు నీరు లేకుండా శుద్ధీకరించడంతో పాటు, ఇరువైపులా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పర్యాటక కేంద్రాలు, అందమైన ఉద్యానవనాలు, మౌలిక సదుపాయాలను కల్పించడమే ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం.

**బఫర్ జోన్ పై మేధోమథనం..**

అయితే.. ఈ 50 మీటర్ల కఠినమైన బఫర్ జోన్ పరిధిని అలాగే కొనసాగిస్తే మధురిడ్జ్ లాంటి పదుల సంఖ్యలో ఉన్న భారీ అపార్ట్‌మెంట్స్, వందలాది ఇండ్లకు భారీగా నష్టం జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ మానవీయ కోణాన్ని పరిశీలించిన మంత్రుల సబ్ కమిటీ ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించింది. జనావాసాలు ఉన్న చోట ఈ 50 మీటర్ల బఫర్ జోన్ పరిధిని కొంత మేర తగ్గించాలా? లేదా బఫర్ జోన్‌లో చేపట్టాలనుకున్న ల్యాండ్ స్కేపింగ్, రిక్రియేషన్ సెంటర్ల విస్తీర్ణాన్ని తగ్గించుకుని ఇండ్లను కాపాడాలా? అనే అంశాలపై తీవ్రంగా మేధోమథనం జరుగుతోంది. హద్దు రాళ్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తిగా ముగిసిన తర్వాత, నష్టం తక్కువగా ఉండేలా తుది డిజైన్లను ఖరారు చేస్తామని అధికారులు చెబుతున్నారు.

# ఫోర్బ్స్ జాబితాలో తెలుగు కుర్రాళ్లు

(మొదటి పేజీ తరువాయి)

**శివ గణేష్ గడ్డం- కామిక్స్ కథలో కాసులు పాఠాలు**

చిన్నప్పుడు కామిక్స్ అంటే కేవలం చందమామ కథలో లేదా సూపర్ హీరోల పోరాటాల్లో ఉండేవి. కానీ, శివ గణేష్ గడ్డం మాత్రం వాటిని ఆర్థిక పాఠాలు నేర్పే ఆయుధాలుగా మార్చేశాడు. నేటి డిజిటల్ యుగంలో డబ్బు నిర్వహణ అనేది చాలా సంక్లిష్టంగా మారింది. చిన్న వయసు నుంచే సేవింగ్స్, బడ్జెటింగ్, ఇన్వెస్టింగ్ వంటి విషయాలపై అవగాహన ఉండాలని శివ భావించి సంక్లిష్టమైన ఆర్థికాంశాలను పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా చేశారు. ఆయన స్థాపించిన Zeni5 అనే స్టార్టప్ ద్వారా పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు కామిక్స్ రూపంలో ఆర్థిక పాఠాసుల అందిస్తున్నారు. ఇందులో కేవలం పొదుపు చేయడమే కాదు, ఇన్సూరెన్స్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ వంటి కీలక అంశాలను కూడా కవర్ చేస్తున్నారు. సంక్లిష్టమైన పదాలు లేకుండా, బొమ్మల ద్వారా అర్థమయ్యేలా చెప్పడం ఈ ప్లాట్‌ఫామ్ ప్రత్యేకత.

**లారీ డ్రైవర్ కుమారుడిగా మధులాష్ బాబు ప్రస్థానం**

మధులాష్ బాబు కథ ఒక సినిమాను తలపిస్తుంది. పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం శృంగవృక్షం అనే చిన్న గ్రామం నుంచి మొదలైన ఆయన ప్రయాణం నేడు ఫోర్బ్స్ వరకు చేరింది. ఒక లారీ డ్రైవర్ కుమారుడిగా జన్మించిన మధులాష్, ప్రభుత్వం పాఠశాలల్లో చదువుకున్నారు. హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు కళాశాల్లో బీటెక్ చేస్తున్నప్పుడు, అక్కడ సరిగా పని చేసే ల్యాబ్‌లు లేకపోవడాన్ని గమనించారు. తనకు ఎదురైన కష్టాలు మరో విద్యార్థికి ఎదురుకాకూడదు అనే బలమైన సంకల్పంతో యన ఎడోధ్వజ ఫౌండేషన్ స్టార్ట్ చేశారు. ఈ ఫౌండేషన్ తీసుకొచ్చిందే ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్ ఇది భారత్ మొదటి ఏఐ ఆధారిత మొబైల్ ల్యాబొరేటరి. ఈ సౌరశక్తితో నడిచే బస్సులో రోబెటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ, త్రీడీ ప్రిటింగ్ వంటి అత్యాధునిక పరికరాలు ఉన్నాయి. ఇందులో ఒక మినీ ప్లానిటోరియం, డ్రోన్ ఆపరేషన్ కిట్లు కూడా ఉన్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన ఈ బస్సు, ఇప్పటివరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాల్లోని అరవై వేల మందికి పైగా విద్యార్థులకు సైన్స్ పాఠాలను చేరువ చేసింది. వీరి ఆలోచనలు కేవలం కాగితాలకే పరిమితం కాలేదు. ప్రపంచం దృష్టిని భారీ స్థాయిలో ఆకట్టుకుంది. తిరుపతిలోని శ్రీ పద్మావ మహిళా విశ్వవిద్యాలయం ద్వారా స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్ కింద 25 లక్షల నిధులు ఎడోధ్వజకు అందాయి. అదనంగా అమెరికాలోని జార్జ్ మాసన్ యూనివర్శిటీ నుంచి 80 లక్షల పెట్టుబడి లభించింది. ఏటా పది విభాగాల్లో అత్యంత వినూత్నంగా ఆలోచించే 300 మందిని ఫోర్బ్స్ గుర్తిస్తుంది. గ్లోబల్ లిస్టులో చేరడం గుర్తింపు పొందడమే.


# సోషల్ మీడియాను లైట్ తీసుకుంటే అంతే!

ముద్ర డెస్క్ :

రాజకీయాల్లో అధికారం సాధించడం ఒక ఎత్తయితే... దాన్ని నిలబెట్టుకోవడం మరో ఎత్తు. సరిగ్గా ఇదే సూత్రాన్ని నమ్ముకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు పార్టీ యంత్రాంగానికి గట్టి హెచ్చరికలే జారీ చేశారు. నాడు రాష్ట్రాన్ని ఇచ్చినా క్రెడిట్ దక్కక పదేళ్లు ప్రతిపక్షంలో కూర్చున్న చేదు జ్ఞాపకాలను గుర్తు చేస్తూ.. నేడు అధికారంలో ఉండి కూడా సోషల్ మీడియాను నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్‌కు మళ్లీ కష్టకాలం తప్పదంటూ అలర్ట్ బెల్స్ మోగించారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ డిజిటల్ విప్లవంతో దూసుకుపోతుంటే, అధికార పార్టీ మాత్రం అలసత్వంలో మునిగిపోయిందనే అసంతృప్తి రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్లో స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కినా, ఆ రాజకీయ ప్రయోజనాలను పూర్తిగా అందిపుచ్చుకోవడంలో పార్టీ విఫలమైంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమ క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకుని, ప్రజల్లో బలమైన నాయకుడిగా నిలవడంతో కాంగ్రెస్ పదేళ్లపాటు అధికారానికి దూరమైంది.అయితే బీఆర్ఎస్ పాలనపై పెరిగిన అసంతృప్తిని కాంగ్రెస్ సోషల్ మీడియా ద్వారా సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. ప్రభుత్వ వైఫల్యాలపై డిజిటల్ ప్రచారం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి తోడ్పడింది. అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం కాంగ్రెస్ సోషల్ మీడియాను ఆశించిన స్థాయిలో వినియోగించలేకపోతోందనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రైతులకు బోనస్, ధాన్యం కొనుగోళ్లు వంటి కార్యక్రమాలకు తగిన ప్రచారం లభించడం లేదని పార్టీ వర్గాలే భావిస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ సోషల్ మీడియాలో దూకుడుగా వ్యవహరిస్తూ ప్రభుత్వంపై విమర్శలు కొనసాగిస్తోంది.

ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియా వ్యవస్థ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పార్టీ కోసం పనిచేసిన డిజిటల్ కార్యకర్తలకు గుర్తింపు లేకపోవడం, ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో లోపాలు ఉన్నాయని ఆయన సూచించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థంగా ప్రచారం చేయకపోతే భవిష్యత్ ఎన్నికల్లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని సీఎం హెచ్చరించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. హెచ్చరికలు కార్యాచరణగా మారుతాయా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# సీఎం జిల్లాల టూర్



ముద్ర డెస్క్ :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అలాగే బహిరంగ సభలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జూన్ 1న ఆదిలాబాద్‌కు సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. జూన్ 3న రంగారెడ్డి జిల్లా కోహెడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం కోహెడలో 239 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో మార్కెట్‌ను నిర్మించనుంది. ఆ తర్వాత అదే రోజు మహబూబ్‌నగర్ జిల్లాలో సీఎం రేవంత్ పర్యటిస్తారు. రాత్రికి సోమశిలలో బస చేయనున్నారు. జూన్ 4న జూరాల, నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పనులను పరిశీలిస్తారు. నార్లాపూర్, వట్టెం, ఏదుల రిజర్వాయర్లను సందర్శించి పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించనున్నారు. జూన్ 5న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలకు బస్సులను రేవంత్ రెడ్డి పంపిణీ చేయనున్నారు. రూ.199 కోట్లతో కొనుగోలు చేసిన 553 బస్సులను మహిళలకు అందించనున్నారు. కాగా, మహిళా సంఘాలకు బస్సులు అందించి, వాటిని తెలంగాణ ఆర్టీసీకి అద్దెకిచ్చే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది.

# నైరుతి ఆగమనం

ముద్ర డెస్క్ :

జూన్ 3,4 తేదీల్లో నైరుతి రుతుపవనాలు కేరళ తీరంలోకి ప్రవేశించనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఇప్పటికే రుతుపవనాలు లక్షద్వీప్‌నకు చేరుకున్నాయని పేర్కొన్నది. రాష్ట్రంలో 5–10 తేదీల్లో రుతుపవనాలు ప్రవేశిస్తాయని, 1నుంచి రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో పెను మార్పులు ఉంటాయని వెల్లడించింది. దీంతో వచ్చే మూడురోజులు రాష్ట్రంలో పొడి వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ.. పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిస్తాయని వివరించింది.

ఒకవైపు రుతుపవనాలు ముంచుకొస్తున్నప్పటికీ ఉష్ణోగ్రతల తీవ్రత కొనసాగుతున్నదని పేర్కొన్నది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో రాబోయే రెండ్రోజులు సాధారణం కంటే 2 నుంచి 4డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని హెచ్చరించింది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా 46 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కాగా, అత్యధికంగా మంచిర్యాల జిల్లా తాండూరులో 46.4 డిగ్రీలు నమోదైనట్టు తెలిపింది. పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.3, వరంగల్ జిల్లా సంగెంలో 46.3, భూపాలపల్లి జిల్లా కాటారంలో 46.2, ఖమ్మం జిల్లా ఏన్కూర్‌లో 46.2, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరులో 46.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్టు వివరించింది. కాగా, బుధవారం ఒక్కరోజే వడదెబ్బకు 19మంది మృత్యువాతపడినట్టు తెలిపింది. రుతుపవనాలు ప్రవేశించేలోపు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకపోవడమే మంచిదని సూచించింది.



సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
ఆదివారం 31.05.2026
www.mudranews.in | @mudranews



## ఆర్థిక స్వేచ్ఛను లక్ష్యంగా పెట్టుకోండి

ప్రతి అవసరానికి ఇతరులపై ఆధారపడకుండా ఉండేందుకు సొంత ఆదాయం అవసరం. ఇది వ్యక్తిగత గౌరవాన్ని, స్వతంత్రతను కాపాడుతుంది.



## ఇతర రాష్ట్రాలకు అక్రమంగా సన్నబియ్యం

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**
**ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం వద్ద ప్రణాళిక లేదు**
**మేం యాత్ర చేసే వరకూ ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం స్పందించలేదు**



**ముద్ర, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో పండే నాణ్యమైన సన్న బియ్యం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా అమ్ముకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు.శనివారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం వద్ద సరైన ప్రణాళిక లేదన్న ఆయన.. ప్రభుత్వం దృష్టంతా కమీషన్లు, కాంట్రాక్టులు, రియల్ ఎస్టేట్ పై ఉందని ఆరోపించారు. మేం యాత్ర చేసే వరకూ ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటోందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని సమస్య కేవలం తెలంగాణలో మాత్రమే ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. పొరుగున ఉన్న ఏపీలో ప్రభుత్వం, అధికారులు సమన్వయం చేసుకుంటున్నారని చెప్పారు. గన్నీ బ్యాగులు సరఫరా చేయలేని దురదృష్టకర పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉందని వీటిని ఓ ఆర్నెళ్ల ముందు వీటిని తెచ్చుకుంటే ఏం రోగం వచ్చిందని మండిపడ్డారు. ఇవాళ్టి వరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కొనుగోలు కోటా పూర్తి కాలేదని అలాంటిది మమ్మల్ని విమర్శించే నైతిక బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎక్కడిదన్నారు. ధాన్యం సేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ ధాన్యం తీసుకోదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుతోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. మీకు చేతగాక కేంద్రంపై విమర్శలా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న నాణ్యమైన సన్నబియ్యం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా సరఫరా చేస్తూ అక్కడి నుంచి నాసిరకమైన సన్ని బియ్యం దిగుమతి చేసుకుంటున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. వాటినే రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు. ఎవరి ఆశీస్సులతో ఇదంతా జరుగుతోందో తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న బియ్యంలో మోసం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తమాషా అయిపోయిందని మాటకు ముందు కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడమే పనిగా మారిందన్నారు. వీళ్లు మాత్రమే నీతిగా పని చేస్తారనే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రైతు డిస్కం అంశం తన దృష్టికి రాలేదన్నారు. రబీ సీజన్ కు సబ్సిడీ ఎందకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి


**– ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్**



**ముద్ర, కూకట్ పల్లి:** గాంధీ భవన్ ప్రాంగణంలోని ఇందిరా భవన్‌లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బండి రమేష్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బూత్ లెవెల్ ఏజెంట్లను, డివిజన్ అధ్యక్షులను, అనుబంధ సంఘాల కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి నుంచి కమిటీలను బలోపేతం చేయడం ద్వారానే కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుంటుందని ఆమె స్పష్టం చేశారు.అనంతరం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఇందుకు సంబంధించి పలు సలహాలు, సూచనలను సమావేశంలో పంచుకున్నారు.కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ.. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాలపై ఇప్పటికే ప్రత్యేక సమావేశాలు నిర్వహించామని తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌లకు త్వరలోనే అందజేస్తామని, పార్టీ బలోపేతానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంట్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు, ముఖ్యాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైల్వే అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాలకు
## టి-సాట్ డిజిటల్ కంటెంట్

**జూన్ 1 నుంచి సెప్టెంబర్ వరకు ప్రసారాలు**
**సీఈఓ బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి**



**ముద్ర, శేరిలింగంపల్లి :** రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు త్వరలో భర్తీ చేసే అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు టి–సాట్ డిజిటిల్ కంటెంట్ అందించనుందని సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు 11,127 అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాల భర్తీ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసిందని వాటిలో సికింద్రాబాద్ మరియు ఈస్ట్ కోస్టు రైల్వే డివిజన్ పరిధిలో 1,420 పోస్టులు భర్తీ చేయనున్నట్టు రైల్వే శాఖ స్పష్టం చేసిందన్నారు. మన రాష్ట్ర యువతకు ఉద్యోగాలు సాధించేందుకు వీలుగా పరీక్షకు సంబంధించిన కంటెంట్ ను డిజిటల్ లెసన్స్ ద్వార అందించాలని నిర్ణయించామన్నారు. మాథమెటిక్స్, మెంటల్ ఎబిలిటీ అండ్ జనరల్ సైన్స్ కు సంబంధించిన సబ్జెక్టులలో సుమారు 300 గంటల కంటెంట్ రోజుకు రెండు గంటల చొప్పున ప్రసారం చేయాలని నిర్ణయించామన్నారు. టి–సాట్ విద్య ఛానల్ లో ఉదయం ఆరు గంటల నుండి ఎనిమిది గంటల వరకు అవే పాఠ్యాంశాలు నిపుణ ఛానల్ లో రాత్రి తొమ్మిది గంటల నుండి 11 గంటల వరకు రెండు గంటల పాటు ప్రసారమౌతాయని వేణుగోపాల్ రెడ్డి వివరించారు. పదవ తరగతి, ఐటిఐ తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి 18 నుండి 30 వయస్సు కలిగి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు డిజిటల్ కంటెంట్ ఉపయోగపడుతుందన్నారు. రైల్వే అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాలకు అక్టోబర్ లో నిర్వహించే పరీక్ష కోసం సెప్టెంబర్ వరకు డిజిటల్ లెసన్స్ ప్రసారమౌతాయన్నారు.

మద్యం మత్తు, క్షణికావేశం, అదనపు కట్నం కోసం వేధింపులు.. ఒక పచ్చని సంసారంలో చిచ్చు పెట్టాయి. అత్తింటివారు బైక్ కొనివ్వలేదనే చిన్న కారణంతో ఒక భర్త కిరాతకుడిగా మారాడు. కట్టుకున్న భార్యను గదిలోనే ఉరేసి దారుణంగా హతమార్చాడు. ఆ తర్వాత పోలీసు కేసు అవుతుందనే భయంతో.. తానూ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ దారుణ ఘటన శుక్రవారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మారేపల్లి శివారిలోని ఒక మామిడితోటలో వెలుగుచూసింది. ఈ ఘటనతో రెండు కుటుంబాల్లోనూ తీవ్ర విషాదం అలుముకుంది.

**కట్నం కింద బైక్ కొనివ్వలేదని దారుణం**

## భార్యను ఉరేసి చంపి.. భర్త ఆత్మహత్య

**అత్తింటివారిపై కోపంతో ఘటన సంగారెడ్డి జిల్లాలో ఘోరం**
**పెళ్లయిన 11 నెలలకే దంపతుల కథ విషాదాంతం**



**ముద్ర, తెలంగాణ బ్యూరో:** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో అదనపు కట్నం వేధింపులు ఒక నవవధువు ప్రాణాన్ని బలిగొనగా, నిందితుడైన భర్త కూడా ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన చోటు చేసుకుంది. మారేపల్లి శివారులోని ఒక మామిడితోటలో నివాసముంటున్న దాసరి అంజయ్య, అత్తింటివారు తనకు ద్విచక్ర వాహనం కొనివ్వలేదన్న కోపంతో భార్య యాదమ్మను గదిలో చున్నీతో ఉరేసి దారుణంగా హత్య చేశాడు. అనంతరం ఈ హత్య కేసు ఎక్కడ పోలీసుల వరకు వెళ్తుందోననే ఆందోళనతో ఘటనా స్థలానికి కొద్ది దూరంలోనే ఉన్న మామిడి చెట్టుకు ఉరేసుకుని తాను కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడు. కొండాపూర్ సీఐ, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామానికి చెందిన దాసరి అంజయ్యకు, నారాయణఖేడ్ మండలం సంజీవ్‌రావుపేటకు చెందిన యాదమ్మతో 11 నెలల క్రితం వివాహమైంది. వివాహం జరిగిన కొన్ని రోజుల పాటు వీరి కాపురం సజావుగానే సాగింది. అంజయ్య తన భార్య, తల్లి, సోదరుడితో కలిసి మారేపల్లి గ్రామ శివారులోని ఒక మామిడితోటను కౌలుకు తీసుకున్నాడు. ఆ తోటలోనే ఒక చిన్న తాత్కాలిక నివాసాన్ని ఏర్పాటు చేసుకుని తోటలో కాసే మామిడి పండ్లను విక్రయిస్తూ ఆ కుటుంబం జీవనం సాగిస్తోంది. అయితే, అంజయ్య కాలక్రమేణా మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో ప్రతిరోజూ భార్య యాదమ్మతో గొడవపడటం అలవాటుగా మార్చుకున్నాడు. యాదమ్మ తల్లిదండ్రులు తనకు ద్విచక్ర వాహనం కొనివ్వాలని.. బైక్ తెస్తేనే నిన్ను సరిగ్గా చూసుకుంటానని తరచూ భార్యను వేధింపులకు గురిచేసేవాడు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం అంజయ్య తల్లి మామిడి పండ్లను విక్రయించేందుకు సమీపంలోని సదాశివపేట పట్టణానికి వెళ్లారు. ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరు మాత్రమే ఉన్నారు. ఆ సమయంలో మరోసారి ద్విచక్రవాహనం కొనిచ్చే విషయంపై ఇద్దరి మధ్య తీవ్రమైన వాగ్వాదం చోటుచేసుకుంది. యాదమ్మ సమాధానంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన అంజయ్య.. ఆమెపై విచక్షణారహితంగా దాడి చేసి గదిలోకి తీసుకెళ్లి ఆమె చున్నీతోనే మెడకు ఉరేసి దారుణంగా హత్య చేశాడు. భార్య యాదమ్మ ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గమనించిన అంజయ్య పోలీసు కేసు అవుతుందని, జైలుకు వెళ్లాల్సి వస్తుందని తీవ్ర ఆందోళన, భయానికి గురయ్యాడు. దీంతో తప్పు చేసినట్లు గ్రహించిన అంజయ్య.. భార్య శవం ఉన్న గది నుంచి బయటకు వచ్చి ఘటనా స్థలానికి కొద్ది దూరంలోనే ఉన్న ఒక మామిడి చెట్టుకు ఉరేసుకొని తాను కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడు. మధ్యాహ్నం కుటుంబ సభ్యులు వచ్చేసరికి ఇద్దరూ శవాలై పడి ఉండటాన్ని చూసి షాక్ అయ్యారు. తోటలో దంపతుల మరణవార్త తెలియగానే స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్యగౌడ్, కొండాపూర్ పోలీసు బృందంతో కలిసి ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను పరిశీలించి, క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. మృతురాలు యాదమ్మ తండ్రి సాయిలు తన కూతురిని అల్లుడు అంజయ్యే బైక్ కోసం వేధించి చంపేసాడని పోలీసులకు ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు మేరకు కొండాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు.

## కొనుగోలులో ప్రభుత్వం విఫలం

**ధాన్యం కొనుగోళ్లపై మంత్రులకే స్పష్టత లేదు**
**ప్రతి గింజను కొనుగోలు చేయాలి**
**పంట ఎలా ఉన్న కొనుగోలు చేయాలి**
**మంత్రి పొన్నం భవిష్యవాణి చెబుతున్నారా?**
**ఎరువుల కొరత సృష్టిస్తే ఖబర్దార్**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**



**ముద్ర, కరీంనగర్ :** ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్ రామచందర్ రావు విమ ర్శించారు. కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల ప్రశిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి హాజరైన ఆయన మీడియా సమావేశంలో పంట కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై మండిపడ్డారు. ధాన్యం కొనుగోలుతో పాటు అవసరమైన అన్ని రకా ల సౌకర్యాలకు పైసలన్నీ కేంద్రమే ఇస్తున్న ప్పటికీ, వడ్లను సరిగా కొనుగోలు చేయలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. స్వయంగా తానే వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకే ''రైతు గోస బీజేపీ భరోసా'' పేరుతో యాత్ర నిర్వహించామన్నారు. అయినా కూడా ఇంకా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడంతో అకాల వర్షానికి రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం వద్ద పంట సేకరణ విషయంలో నిర్దిష్ట గణాంకాలు లేవని, మంత్రులే తలా తోక లేని సమాధానాలు చెబుతున్నారని, వారి వద్ద ఉన్న లెక్కలన్నీ గందరగోళంగా ఉన్నాయన్నారు. చేతకాని ప్రభుత్వంతో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, కొనుగోళ్లలో విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలలో యుద్ధ ప్రాతిపదికన మిగిలి ఉన్న ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని, అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కొనుగోళ్లను వదిలేసి ఎరువుల గురించి ముందే మాట్లాడుతూ భవిష్యవాణి చెబుతున్నారని ఘాటు గా విమర్శించారు. ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేయాలని ఆలోచనతో అనవసర వ్యాఖ్యలు చేస్తుందని మండి పడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితులు యూరియా ఇబ్బందులను దృష్టి లో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత లేకుండా అన్ని ప్రయత్నాలు చేస్తుంద ని తెలిపారు. రైతులకు యూరియాను సక్రమంగా సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలని చూస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బొడిగే శోభ, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పండుగలా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**వాడవాడనా కేక్ కటింగ్‌లు**
**వృద్ధులకు, పేదలకు అన్నదానాలు, పండ్ల పంపిణీ**
**వైద్య శిబిరాలు, రక్తదానాలు**




**ముద్ర, కరీంనగర్:** ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్‌రావు పిలుపు మేరకు భారీగా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ చౌక్‌లో భారీ కేక్‌ను కూడా చైర్మన్ నరేందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు కట్ చేశారు. కాంగ్రెస్ నాయకుడు ఇసంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వృద్ధులకు, ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. కల్ల రమేశ్ ఆధ్వర్యంలో రెవెన్యూ క్లబ్‌లో రెడ్‌క్రాస్ వారితో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం ఆధ్వర్యంలో మంచిర్యాల చౌరస్తాలో శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న కేక్ కట్ చేశారు. పాత బజారులో డివిజన్ కాంగ్రెస్ నాయకుడు జిల్లోజు శ్రీనివాస్, మారుతి నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుడు దుగ్గు మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పాల్గొని కేక్ కట్ చేసి చేశారు. శివాలయంలో జల్లోజు శ్రీనివాస్, కోతిరాంపూర్ పోచమ్మ దేవాలయం వద్ద కాంగ్రెస్ నాయకుడు వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 42 డివిజన్ భగత్నగర్ లో దుద్దిల్ల శ్రీధర్ బాబు యువసేన జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీ లోని వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వావిలాలపల్లిలో మాజీ కార్పొరేటర్ కోటగిరి భూమా గౌడ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి, డివిజన్ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు, వృద్ధులకు ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. గాంధీ రోడ్ లో 30 డివిజన్ కార్పొరేటర్ కల్లపల్లి శారద బాలరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కురుమ వాడలో కాంగ్రెస్ నాయకురాలు కర్రె పావని ఆధ్వర్యంలో అనాథలకు ఆహార ప్యాకెట్లు వాటర్ బాటిల్లు అందజేశారు. కురుమవాడలో మాజీ కార్పొరేటర్ మీసా రమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. 11వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ ఆకుల నర్మద ఆధ్వర్యంలో మీసేవ కార్యాలయంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కట్టరాంపూర్ లోని శ్రీ అభయాంజ నేయ స్వామి ఆలయం, శివాలయంలో పూజలు చేశారు. అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

## పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**ముద్ర, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు అన్ని పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేసి చరిత్రలో నిలిచి పోయే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో రూ.32.05 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి మంత్రి వాకిటి శ్రీ హరి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ వలన అజిలాపురం, గద్దెగూడెం, వెంకటాయపల్లి గ్రామాలకు 1400 ఎకరాల ఆయకట్టుకు కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుంచి సాగునీరు అందుతుందని తెలిపారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంకు ప్రాధాన్యతనిచ్చి ఉమ్మడి పాలమూరు జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, తదితర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి చేశామని చెప్పటం పూర్తి గా అబద్ధం అన్నారు. ఒక్క ఎకరా ఆయకట్టుకు నీరు ఇవ్వలేదని అన్నారు. జూన్ 4,5 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు తాను ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు, పెండింగ్ పనులు పరిశీలించి అవసరమైన నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. జూన్ 4 న జూరాల నుంచి ప్రారంభించి 4,5 తేదీల్లో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, నార్లాపూర్, ఉద్దండాపూర్ రిజర్వాయర్లను భూసేకరణ, పెండింగ్ పనులకు ఎన్ని వేల కోట్ల నిధులైనా మంజూరు చేసి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్ ల నిర్మాణం భూసేకరణకు, ఆర్అండ్ఆర్, పెండింగ్ బిల్లులు నిధులు విడుదల చేసి ఇరిగేషన్ ప్రాజెక్ట్ పెండింగ్. పనులు, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేస్తామన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో కొడంగల్ నారాయణపేట, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పెండింగ్ పనులు ప్రభుత్వం వచ్చే రెండున్నరేళ్లలో పూర్తిచేస్తామని ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కోరిన విధంగా చౌదరిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తానని ప్రకటించారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కోయిల్ సాగర్ కాలువల మరమ్మతులకు, 22 వేల ఎకరాలకు అదనంగా సాగు నీరు. అందించవచ్చని తెలిపారు. రూ.87 కోట్ల వ్యయం తో చౌదరిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కు ప్రతిపాదనలు పంపామని, అనుమతులు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, ఎస్.పి.డి.జానకి, సర్పంచ్ అనంతమ్మ, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## కనీసం మూడేళ్ల పొదుపు సిద్ధం చేసుకోండి

ఉద్యోగం మానేయాల్సిన పరిస్థితులు వచ్చినా ఇబ్బంది లేకుండా మూడు సంవత్సరాలకు సరిపడా సేవింగ్స్ ఉంచుకోవాలి. ఇది అత్యవసర సమయాల్లో భరోసా ఇస్తుంది.



# పుష్కరపాలనలో హామీలను నెరవేర్చని మోడీ ప్రభుత్వం-వైఫల్యాలు!



మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం 2014 మే 26న కేంద్రంలో అధికారంలోకి వచ్చి 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకుంది. అధికారంలోకి రాకముందు ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, నల్లధనాన్ని వెలికితీసి ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు అందిస్తామని, ధరల నియంత్రణతో ప్రజలకు మెరుగైన జీవనం కల్పిస్తామని హామీ ఇచ్చినా వాటిని అమలు చేయడంలో విఫలమైందని సీపీఐ సీనియర్ నాయకుడు ఉజ్జిని రత్నాకర్‌రావు విమర్శించారు. దేశంలో నిరుద్యోగం తీవ్ర స్థాయికి చేరిందని, యువతకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

2016లో చేపట్టిన నోట్ల రద్దు నిర్ణయం ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని, దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపిందని పేర్కొన్నారు. రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే గణనీయంగా పడిపోవడంతో పాటు విదేశీ మారక నిల్వలు కూడా తగ్గుముఖం పట్టాయని అన్నారు. మరోవైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ల ధరలు భారీగా పెరగడంతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరిగిందని విమర్శించారు. పన్నుల వసూళ్లు భారీగా పెరిగినా, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడలేదని ఆయన అభిప్రాయపడ్డారు.

నిత్యావసర వస్తువుల ధరలు 30 శాతం నుంచి 300 శాతం వరకు పెరగడంతో మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. రైతులకు కనీస మద్దతు ధరలు ప్రకటించినా, పంటలను గిట్టుబాటు ధరలకు విక్రయించే పరిస్థితి లేదని, వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. రైతుల అప్పులు, ఆత్మహత్యలు పెరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.

అలాగే కేంద్ర ప్రభుత్వం భారీగా అప్పులు చేస్తోందని, దేశ రుణభారం గణనీయంగా పెరిగిందని రత్నాకర్‌రావు ఆరోపించారు. ఆర్థిక, సామాజిక, విద్య, ఆరోగ్యం, పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సూచికలు వంటి పలు రంగాల్లో భారత్ అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో వెనుకబడిందని పేర్కొన్నారు. 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్', 'వికసిత్ భారత్' వంటి నినాదాలు ఉన్నప్పటికీ, వాటి ఫలితాలు సామాన్య ప్రజల జీవితాల్లో కనిపించడం లేదని అన్నారు. కార్పొరేట్ వర్గాల సంపద పెరుగుతుండగా, పేదలు, మధ్యతరగతి ప్రజల ఆదాయాలు మరియు జీవన ప్రమాణాలు పెద్దగా మెరుగుపడలేదని విమర్శించారు. దేశ అభివృద్ధి ప్రచారంలో కనిపిస్తున్నంతగా వాస్తవ పరిస్థితుల్లో లేదని, 12 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలపై కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

**- ఉజ్జిని రత్నాకర్ రావు**
**9490952646**
**సిపిఐ సీనియర్ నాయకులు**



## విత్తనాల కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండండి

**రైతులకు పోలీసుల హెచ్చరిక**

**ముద్ర, తెలంగాణ బ్యూరో :** సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు విత్తనాల కొనుగోలులో అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పోలీసులు సూచించారు. నకిలీ, కల్తీ విత్తనాల పట్ల ఉదాసీనంగా వ్యవహరించొద్దని హెచ్చరించారు. ఈ మేరకు శనివారం 'ఎక్స్' వేదికగా తెలంగాణ పోలీస్ అధికారిక ఖాతా ద్వారా రైతులకు పలు కీలక సూచనలతో కూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకుండా ఉండేందుకు, అలాగే కల్తీ వ్యాపారుల ఆటకట్టించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పోలీసు లు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎవరైనా అమాయక రైతులను మోసం చేస్తూ కల్తీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠినమైన 'పీడీ యాక్ట్' నమోదు చేస్తామని హెచ్చరించారు.

## అధికారంలోకి రాగానే 111 జీవో ఎత్తివేత: కవిత



**ముద్ర, మొయినాబాద్:** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధికారంలోకి వచ్చిన వెంటనే 111 జీవోను ఎత్తివేస్తామని ఆ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. శనివారం మొయినాబాద్‌లో నిర్వహించిన టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, 111 జీవో పరిధిలోని ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 111 జీవో పరిధిలో ఉన్న 120 గ్రామాల ప్రజలు తమ భూములను స్వేచ్ఛగా వినియోగించుకోలేక నష్టపోతున్నారని కవిత పేర్కొన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో భూముల ధరలు భారీగా పెరిగినా, ఈ ప్రాంత ప్రజలు మాత్రం సరైన లాభం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీలు 111 జీవో ఎత్తివేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. తమ పార్టీ మాత్రం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కుల పరిరక్షణ, మహిళల అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పన లక్ష్యాలతోనే తమ పార్టీ ఏర్పాటైందని కవిత తెలిపారు. సృజనాత్మక ఆలోచనలు ఉన్న యువతకు ఎలాంటి గ్యారంటీ లేకుండా రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు అందించే విధానాన్ని తీసుకు వస్తామని చెప్పారు. మహిళల సంక్షేమానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.అంతకుముందు కవిత చిలుకూరు బాలాజీ స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సొరం గల్ గ్రామంలో నిర్మిస్తున్న బస్ షెల్టర్‌కు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుష్కరాలలో భక్తులు పెరుగుతున్నారు జాగ్రత్త వహించండి

**అధికారుల అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**మహదేవపూర్, ముద్ర:** సరస్వతి అంత్య పుష్కరాలు ముగింపు దశకు వచ్చిన సందర్భంగా రానున్న రెండు రోజులు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పుష్కర ఘాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సేవలు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఎండల నుండి రక్షణ చర్యలు తదితర అంశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. రద్దీ ఉండే ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో వాహనాలు రద్దీ, ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. వాహనాల క్రమబద్ధీకరణ, రద్దీ నియంత్రణకు పోలీసు, రవాణా శాఖ అధికారులు భక్తులకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయంలో భక్తులు క్యూ పాటించుట, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతి రాజ్ అధికారులతో పాటు నిరంతరం ఉచితమంచినీరు సరఫరా చేసే మిషన్ భగీరథ శాఖల అధికారులు





అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎండ దృష్ట్యా భక్తులు తెల్లవారుజాము నుండే త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించి స్వామి దర్శనానికి వచ్చే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన విధుల్లో అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

**సరస్వతి పుష్కర స్నానం ఆచరించిన కర్ణాటక స్వామీజీ**

మహాదేవపూర్, ముద్ర: కర్ణాటక రాష్ట్రానికి చెందిన భీమనకట్టె మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ రఘువరేంద్ర తీర్థ స్వామీజీ కాలేశ్వరం పుణ్యక్షేత్రాన్ని సందర్శించి త్రివేణి సంగమములో పుష్కర స్నానమాచరించారు. వారికి ఆలయ చైర్మన్ దేవాదాయ శాఖ అధికారులు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామీజీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి ప్రత్యేక పూజాభిషేకాలు నిర్వహించారు. అనంతరం శుభానంద దేవి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆశీర్వచన మంటపములో స్వామివారికి ధార్మిక సలహాదారు గోవింద హరి, ఈవో మహేష్ శేష వస్త్రాలను సరస్వతి మాత జ్ఞాపికను బహుకరించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేయగా రఘువరేంద్ర తీర్థ స్వామీజీ భక్తులను ఆశీర్వదించారు.

# సైకోలో పెరుగుతున్న ఫ్రస్ట్రేషన్

**గొడ్డలి పార్టీపై చంద్రబాబు విమర్శలు**
**సునీత పోరాటానికి చంద్రబాబు మద్దతు**
**మహిళా బిల్లులతో రాజకీయాల్లో మార్పులు**
**తెలంగాణ వ్యాఖ్యలపై బక్కనికి చంద్రబాబు హెచ్చరిక**



**ముద్ర, అమరావతి :** గొడ్డలి పార్టీ అని ప్రజల్లోకి వెళ్లే కొద్ది సైకోలో ఫ్రస్ట్రేషన్ పెరుగుతోందని సీఎం చంద్రబాబు విమర్శించారు. సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారని చెప్పారు. ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ''వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ అరాచకాలు నాకు కూడా తెలియవు. ప్రజాస్వామ్యానికి ఇలాంటి వాళ్లు పనికిరారు. మావోయిస్టులు తుపాకులతో రాజ్యాధికారా న్ని సాధించలేరు. వీళ్లు మాత్రం గొడ్డలితో ఎలా రాజకీయాలు చేస్తారు? వివేకా హత్య కేసులో సునీత పోరాటంలో న్యాయం ఉంది. తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు ఆమెకు ఉంది. ఆమె పోరాటం వల్లే ఇప్పటికీ ఆ హత్య కేసు సజీవంగా ఉంది. నేటి తరానికి కూడా వీళ్ల హత్యా రాజకీయాలు తెలుస్తున్నాయి'' ''నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లులపై కేంద్రం పట్టుదలగా ఉంది. ఇవి దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొస్తాయి. రెండు బిల్లులను విడదీసి చూడాల్సిన అవసరం లేదు. బిల్లులను గతంలో వ్యతిరేకించిన వారి ఆలోచనలు ఇప్పుడు మారొచ్చు. తెదేపా ప్రకటించిన 33 శాతం రిజర్వేషన్లు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. మహిళలకు మొదటినుంచి మా పార్టీ అండగా ఉంది. పునర్విభజనలో 2011 జనాభా లెక్కలైనా, తాజా జనాభా లెక్కలైనా మనకు నష్టం. ఉన్న స్థానాలను 50 శాతం పెంచితే ఎవరికీ నష్టం ఉండదు'' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**బక్కని నర్సింహులు వ్యాఖ్యలు సరికాదు: చంద్రబాబు**

తెదేపా జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌ఛార్జులు, ముఖ్యనేతలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమావేశమయ్యారు. హైబ్రిడ్ మహానాడు విజయవంతమైందన్నారు. మహానాడు సందర్భంగా తెలంగాణ తెదేపా నేత బక్కని నర్సింహులు చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి తప్పుపట్టారు.

తెలంగాణపై ఆయన చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఏ ఒక్కరీ మనోభావాలు దెబ్బతీయకూడదని సూచించారు. తెలుగు జాతి ఒక్కటేనని చెప్పారు. తెదేపా పుట్టిందే తెలంగాణ గడ్డపై అని గుర్తుచేశారు. ఆ రాష్ట్రంలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉందన్నారు.ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. రాజ్యసభ స్థానాలకు అవకాశం కల్పించాలని పలువురు ఆశావహులు ఆయన్ను కోరారు. వర్ల రామయ్య, కంభంపాటి రామ్మోహన్‌రావు, రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## జూన్ 7న 'ఫిట్ ఇండియా-సండేస్ ఆన్ సైకిల్'



**ముద్ర, హైదరాబాద్ :** క్రీడలు, ఫిట్‌నెస్ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) ఆధ్వర్యంలో జూన్ 7న గచ్చిబౌలి స్టేడియంలో 'ఫిట్ ఇండియా–సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యకర జీవనశైలిపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శాట్స్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్ శుక్రవారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి కార్యక్రమానికి ఆహ్వానించారు. గవర్నర్ ఆహ్వానాన్ని స్వీకరించి కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సైక్లింగ్ ర్యాలీ ఏర్పాట్లపై ఎల్బీ స్టేడియంలోని శాట్స్ కార్యాలయంలో వివిధ సైక్లింగ్ సంఘాల ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లను ఖరారు చేశారు. 'ఫిట్‌నెస్ కి డోస్–ఆధా గంటా రోజ్' నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువత, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సాధారణ ప్రజల్లో ఆరోగ్యం, ఫిట్‌నెస్, చురుకైన జీవన విధానంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.గచ్చిబౌలి స్టేడియం ప్రధాన ద్వారం నుంచి ప్రారంభమయ్యే సైక్లింగ్ ర్యాలీ ఐఐఐటీ జంక్షన్, గచ్చిబౌలి ఫ్లైఓవర్, పిస్తా హౌస్ జంక్షన్, బిట్స్, కేబుల్ బ్రిడ్జ్, మాదాపూర్, భారతీయ విద్యాభవన్ సెంటర్ రోడ్, బయోడైవర్సిటీ రోడ్ మీదుగా తిరిగి స్టేడియానికి చేరుకుంటుంది. ఈ కార్యక్రమంలో సుమారు 2,000 మంది సైక్లిస్టులు పాల్గొనే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పాల్గొనే వారందరికీ తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ తరఫున పతకాలను, సర్టిఫికెట్లు అందజేయనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సోనిబాలా దేవి మాట్లాడుతూ సైక్లింగ్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడంతో పాటు పర్యావరణ హిత రవాణా విధానమని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించడంలో, సుస్థిర జీవనశైలిని ప్రోత్సహించడంలో సైక్లింగ్ కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు, ఉద్యోగులు, వివిధ సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా సామాజిక అనుబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు నమోదు, ఇతర వివరాల కోసం గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కె. మధును 9000033100 నంబర్‌లో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

## ఇండిగోకు భారీ ఎదురుదెబ్బ.. రూ.2,394 కోట్ల నష్టం

**ముద్ర, హైదరాబాద్ :** దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ IndiGo 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. మొత్తం ఆదాయం, కార్యకలాపాల సామర్థ్యం పెరిగినప్పటికీ, రూపాయి విలువలో తీవ్ర పతనం, విదేశీ మారకపు నష్టాలు, కార్మిక చట్టాల మార్పులు మరియు సవాలుతో కూడిన నిర్వహణ పరిస్థితుల ప్రభావంతో సంస్థ రూ.2,394 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. అయితే విదేశీ మారకపు ప్రభావం, అసాధారణ అంశాలను మినహాయిస్తే కంపెనీ రూ.7,502 కోట్ల నికర లాభాన్ని ఆర్జించినట్లు వెల్లడించింది. 2025-26లో ఇండిగో సామర్థ్యం 9.5 శాతం పెరగగా, మొత్తం ఆదాయం 6.4 శాతం వృద్ధి చెంది రూ.89,513 కోట్లకు చేరుకుంది. ప్రయాణికుల సంఖ్య కూడా 4 శాతం పెరిగి 12.34 కోట్లకు చేరింది. మార్చి 2026తో ముగిసిన నాలుగో త్రైమాసికంలో కూడా కంపెనీ రూ.2,537 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. అయితే విదేశీ మారకపు ప్రభావాన్ని మినహాయిస్తే అదే త్రైమాసికంలో రూ.1,921 కోట్ల లాభం వచ్చినట్లు సంస్థ తెలిపింది. మధ్యప్రాచ్య ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, కరెన్సీ మార్పిడి ప్రభావాలు కంపెనీ ఫలితాలపై ప్రతికూల ప్రభావం చూపినట్లు ఇండిగో వెల్లడించింది.

## రైస్ మిల్లర్ల దోపిడీకి వత్తాసు

**తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ధ్వజం**



**ముద్ర, తెలంగాణ బ్యూరో :** రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోళ్ల తూకంలో తప్ప, తాలు పేరుతో తరుగును తీస్తూ రైతులను నిట్టనిలువునా దోపిడీకి గురి చేస్తూ రైతులను మోసం చేస్తున్న రైస్ మిలర్లపై అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలను తీసుకోకుండా వత్తాసు పలుకుతోందనీ తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు తీయడం దారుణమనీ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైస్ మిలర్లతో కుమ్మక్కై అన్నదాతలను ఇష్టనుసారంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని ప్రగల్భాలు పలుకుతున్న అధికార యంత్రాంగం కేవలం ప్రకటనలకే పరిమితమవుతూ చేతల్లో రైస్ మిలర్ల దోపిడిని ఏమాత్రం అడ్డుకోకుండా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించకుండా నిమ్మకు నిరేత్తినట్లుగా వ్యవహరిస్తూ రైతుల కష్టాలను, నష్టాలను పట్టించుకోకుండా రైస్ మిలర్ల దోపిడీకి వత్తాసు పలకడం విచారకరమనీ శేర్ నర్సారెడ్డి ధ్వజమెత్తారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండడముతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, సకాలంలో గన్ని సంచులను, హమాలీలను, లారీలను సమకూర్చడములో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. అకాల వర్షాలతో తడిసిన వరి దాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లలో క్వింటాలుకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు పేరిట రైతులను దోపిడీకి గురి చేస్తున్న రైస్ మిలర్లపై చర్యలు చేపట్టెందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరా సంబంధాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకొని రైతులకు తగు న్యాయం చేయాలని తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కోరారు.

## మంత్రాలయం వద్ద తుంగభద్రలో ఐదుగురు గల్లంతు

**ముద్ర, అమరావతి :** తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లి ఐదుగురు గల్లంతయ్యారు. కర్నూలు జిల్లా మంత్రాలయం వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. గల్లంతైన వారిని ఉరవకొండకు చెందిన సంధ్య (22), హైదరాబాద్‌కు చెందిన యువన్ చంద్ర (5), సతీశ్ (35), మంత్రాలయానికి చెందిన రాఘవేంద్ర (25), ధను (23)గా గుర్తించారు. వీరంతా బంధువుల ఇంట్లో సత్యనారాయణ వ్రతం కోసం వచ్చారు. అనంతరం ఈత కోసం నదిలోకి దిగి.. లోతు అంచనా వేయలేక గల్లంతయ్యారు. వీరి కోసం పోలీసులు, మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
ఆదివారం 31-05-2026
www.mudranews.in | @mudranews



**పెళ్లి తర్వాత కూడా భవిష్యత్తును ప్లాన్ చేయండి**

పిల్లలు, కుటుంబ బాధ్యతల వల్ల కెరీర్‌కు విరామం వచ్చినా తిరిగి ప్రారంభించే అవకాశం ఉండాలి. అందుకు ముందుగానే ఆర్థికంగా సిద్ధంగా ఉండటం మంచిది.

# మహిళా సాధికారతే కాంగ్రెస్ లక్ష్యం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ముద్ర, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి: మహిళల అభ్యున్నతి, ఆర్థిక స్వావలంబన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 'మహిళా శక్తి సూపర్ మార్కెట్లు' ఏర్పాటు చేసి, మహిళా సంఘాల సభ్యులను భాగస్వాములు, షేర్ హోల్డర్లుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ సూపర్ మార్కెట్ల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు, ఆర్థిక బలం పెరుగుతాయని, భవిష్యత్తులో ఇవి పెద్ద కార్పొరేట్ సంస్థలుగా ఎదిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే రైస్ మిల్లులు, ఇతర పారిశ్రామిక యూనిట్ల నిర్వహణలోనూ మహిళలకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేం



దర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బాలికల చదువుతోనే
# బాల్య వివాహాల నిర్మూలన సాధ్యం

### - కలెక్టర్ ప్రియాంక

ముద్ర, నారాయణపేట: బాలికలు ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడం సాధ్యమవుతుందని, నారాయణపేటను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పిలుపునిచ్చారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం, మాక్ పార్లమెంట్‌లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బాలికలు ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన వారు బాలికలే కావడం గర్వకారణమని పేర్కొన్నారు. అయితే పదో తరగతి తర్వాత తీసుకునే నిర్ణయాలు వారి భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని, విద్యను మధ్యలో ఆపకుండా ముందుకు సాగాలని సూచించారు. మహిళా అక్షరాస్యత పెంపునకు కృషి చేస్తున్న వాలంటీర్లను అభినందించారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనకు మిషన్ మోడ్‌లో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలు తమ హక్కుల కోసం ధైర్యంగా నిలబడాలని, తమ స్నేహితుల కోసం కూడా పోరాడాలని సూచించారు. మహిళల విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిరోధక చట్టంపై మాక్ పార్లమెంట్ నిర్వహించిన కిశోర బాలికలను కలెక్టర్, ఎస్పీ అభినందించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రా లు అందజేశారు.

## రిటైర్డు పోలీసు అధికారులకు సన్మానం



ముద్ర, మల్కాజిగిరి: మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌లో పదవీ విరమణ పొందిన ఆరుగురు పోలీసు అధికారులను పోలీస్ కమిషనర్ సుమతి సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో క్రమశిక్షణతో సేవలందించిన అధికారులను అభినందించారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా గడుపుతూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అలాగే వారికి రావాల్సిన పెన్షన్, ఇతర ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ ఇందిరా, అదనపు డీసీపీ శివకుమార్ ఎస్ బి ఎ సి పి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త పార్టీ శ్రేయస్సుకు పాటుపడాలి



ముద్ర, కాప్రా: ప్రతి కార్యకర్త పార్టీ శ్రేయస్సుకు పాటుపడాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ బిల్డింగ్ రౌండ్ బిల్డింగ్ లో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ అలాగే బీఆర్ఎస్ పార్టీ మెంబర్‌షిప్ సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, పెద్దాపురం కుమారస్వామి, బేతాళ బాలరాజు, షేర్ మణమ్మ, మురళి పంతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య సేవలకే డా.స్వరాజ్యలక్ష్మి జీవితం అంకితం

### - ఎమ్మెల్యే వంశీకృష్ణ




ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్: నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వి. స్వరాజ్యలక్ష్మి ప్రజారోగ్య రంగంలో మూడు దశాబ్దాలకు పైగా అందించిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆమె పదవీ విరమణ సన్మానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రజారోగ్య పరిరక్షణను విధిగా కాకుండా సేవా ధర్మంగా భావించి పనిచేసిన అరుదైన అధికారిణిగా ఆమెను అభినందించారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణలోనూ, ప్రజారోగ్య కార్యక్రమాల అమలులోనూ ఆమె చూపిన అంకితభావం యువ వైద్యులకు ఆదర్శమని పేర్కొన్నారు. పదవీ విరమణ ఉద్యోగ జీవితానికే పరిమితమని, సమాజ సేవకు ముగింపు కాదని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ఎల్.బి. శ్రీ దేవసహాయం, పి. అమరేందర్ మాట్లాడుతూ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి సేవలు జిల్లాకు చిరస్మరణీయమని కొనియాడారు. ఇంచార్జీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవికుమార్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, అధికారులు, మిత్రులు, బంధువులు పాల్గొని ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన కిశోర బాలికలు



ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్: నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ చౌరస్తాలోని జిల్లా పోలీసు కార్యాలయాన్ని శనివారం సుమారు 150 మంది కిశోర బాలికలు సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో జరిగే విధులు, వివిధ విభాగాల పనితీరుపై బాలికలకు పోలీసు అధికారులు అవగాహన కల్పించారు. జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్ల ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ శంకర్, జిల్లా పోలీసు కార్యాలయంలోని వివిధ విభాగాలు, వాటి విధులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి బాలికలకు వివరించారు. పోలీసు శాఖ ప్రజల భద్రత కోసం ఎలా పనిచేస్తుందో తెలియజేశారు.

అనంతరం సీ-టీమ్ ఇన్‌చార్జి విజయలక్ష్మి ఏఎస్ఐ మాట్లాడుతూ, సీ-టీమ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, మహిళలు మరియు బాలికల భద్రత కోసం చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కిశోర బాలికలతో పాటు ఉపాధ్యాయ బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు డిస్కం రైతాంగానికి శాపం

### - టీఆర్ఎస్ నేత మెట్టుగాడి ప్రభాకర్



ముద్ర, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి: రైతు డిస్కం పేరుతో తెలంగాణ రైతాంగాన్ని నష్టపరిచే కుట్ర జరుగుతోందని తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇన్‌చార్జి మెట్టుగాడి ప్రభాకర్ ముదిరాజ్ ఆరోపించారు. రైతులు కోరుకోకుండానే ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ నిర్ణయం వ్యవసాయ రంగానికి గొడ్డలిపెట్టు లాంటిదని ఆయన విమర్శించారు. రైతులకు మేలు చేసే నిర్ణయమైతే ప్రభుత్వం ఆరు నెలలుగా ఎందుకు గోప్యంగా ఉంచిందని ప్రశ్నించిన ఆయన, డిస్కమ్‌లకు ఉన్న రూ.69 వేల కోట్ల బకాయిల్లో రూ.54 వేల కోట్లు ప్రభుత్వమే చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ముందుగా ఆ బకాయిలను చెల్లించి ప్రస్తుతం ఉన్న డిస్కమ్‌లను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కొత్త రైతు డిస్కం వల్ల రైతులకు ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువగా ఉంటాయని, సిబ్బంది కొరత కారణంగా విద్యుత్ సేవలు మరింత దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ బోర్ల భవిష్యత్తు అనిశ్చితిలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ అంశంపై హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని ఈఆర్సీని కోరిన ప్రభాకర్, రైతుల భవిష్యత్తును ప్రభావితం చేసే ఈ ప్రతి పాదనను తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రైతు డిస్కంలో తెలంగాణ ఉద్యోగులకు ప్రాధాన్యం కల్పించి, విద్యుత్ రంగ ఉద్యోగుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.

# కొండారెడ్డిపల్లి అభివృద్ధి పనులు జూన్ లో పూర్తి చేయాలి

### - కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

ముద్ర ప్రతినిధి, నాగర్‌కర్నూల్: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జూన్ నెలాఖరులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన వివిధ శాఖల పనుల పురోగతిని పరిశీలించారు.

పాఠశాల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రహదారులు, డ్రైనేజీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. కొండారెడ్డిపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొంటూ,



నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గడువులోపు పూర్తి కాని పనులపై బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు కేవీ నరసింహారెడ్డి, అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఆర్డీవో జనార్దన్ రెడ్డి, ఐసిడీఎస్ పీడీ రాజేశ్వరి తదితర అధికారులు పాల్గొన్నారు.

# పొగాకుకు దూరంగా ఉండండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి

### - డీఎంహెచ్ఓ డాక్టర్ రవికుమార్



ముద్ర ప్రతినిధి, నాగర్‌కర్నూల్: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా పాత కలె క్టరేట్ కార్యాలయ ఆవరణలో శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య సిబ్బందితో పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిగరెట్లు, బీడీలు, తంబాకు, గుట్కా, జర్దా వంటి పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల నోరు, గొంతు, ఊపిరితిత్తులు, ఆహార నాళం తదితర అవయవాలకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. గుండె పోటు, అధిక రక్తపోటు, పక్షవాతం, మధుమేహం వంటి వ్యాధులకు కూడా పొగాకు వినియోగం ప్రధాన కారణమని హెచ్చరించారు. చిన్న వయసులో ప్రారంభమైన ఈ అలవాటు వ్యస నంగా మారి యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని పేర్కొంటూ, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పొగాకు మరియు ఇతర ఉత్పత్తుల చట్టం-2003 ప్రకారం 18 ఏళ్లలోపు వారికి పొగాకు ఉత్పత్తుల విక్రయం నిషేధమని, విద్యా సంస్థల 100 గజాల పరిధిలో వీటి అమ్మకాలు చేయరాదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రామకృష్ణ, ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కు రాజకీయ పక్షాలు సహకరించాలి

ముద్ర, మహబూబ్ నగర్: త్వరలో నిర్వహించనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు రాజకీయ పక్షాలు సహకరించాలనీ కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్ సూచించారు. శనివారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఎస్ఐఆర్ పై జరిగిన అఖిల పక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు పేరును ఓటరు జాబితాలో చేర్పించుటకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలన్నారు. ఒకవేళ జాబితాలో నుంచి అనర్హుల పేర్లను తొలగించాల్సి ఉంటదని, అందుకు ఇంటింటికి వచ్చే బూత్ లెవెల్ ఆఫీసర్లకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ మాధవి, బీఆర్ఎస్ నుంచి నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కాటం జంబులయ్య, అంకిరావు పల్లి జగదీశ్వర్ రెడ్డి, భాస్కర్ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ ఫయాజ్, బీఎస్పీ నాయకులు కురుమయ్య కాంగ్రెస్ పార్టీ నుంచి మండల అధ్యక్షుడు బాలరాజు, మాజీ సర్పంచ్ వెంకట స్వామి పాల్గొన్నారు.

## పాము కాటుతో బాలుడి మృతి

ముద్ర, నాగర్ కర్నూల్: పాము కాటుతో బాలుడు మృతి చెందిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం సల్కరిపేటలో జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. సల్కర్‌పేట గ్రామానికి చెందిన మేకల బంగారయ్య, అంజనమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు. అయితే శుక్రవారం రాత్రి ఇంటి ముందు నిద్రిస్తుండడంతో అర్ధరాత్రి కట్లపాము చరణ్ (10)ను కాటు వేసి పక్కనే పాము పడుకుంది. ఇది గమనించిన తల్లిదండ్రులు నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే బాలుడు మృతి చెందాడని వైద్యులు నిర్ధారించినట్టు తెలిపారు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు శోకసముద్రంలో ఉన్నారు.

## అంగన్ వాడీలో యూనిఫాంల పంపిణీ

ముద్ర, మహబూబ్ నగర్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఊట్కూర్ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఊట్కూర్ గ్రామంలో సర్పంచ్ రేణుక, పెద్దజేట్రం గ్రామంలో సర్పంచ్ వాకిటి వెంకటేష్, చిన్నపొర్ల గ్రామంలో సర్పంచ్ నిఖిత, కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ నర్సింహులుతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్ లు చిన్నారులకు యూనిఫాంలను అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల విద్య, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసానికి తొలి మెట్టుగా నిలుస్తాయని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం, ప్రాథమిక విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
ఆదివారం 31.05.2026
www.mudranews.in | @mudranews



**పెళ్లికి పరిమిత బడ్జెట్ పెట్టుకోండి:**



అనవసర ఆర్భాటాల కంటే అవసరమైన ఖర్చుల కే ప్రాధాన్యం ఇవ్వాలి. బడ్జెట్‌తో ముందు కెళ్తే డబ్బు వృథా కాకుండా ఉం టుంది.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**ముద్ర, కరీంనగర్:**

నగరంలోని ఇందిరా చౌక్‌తో పాటు పలు ప్రాంతాల్లో శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌తో పాటు పలువురు నాయకులతో కలిసి కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని కరీంనగర్ నియోజకవర్గం లో 80 ప్రాంతాల్లో కార్యకర్తలు ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మూడు పర్యాయాలు మంత్రిగా సేవలందిస్తూ తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ రాష్ట్రానికి కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. తన తండ్రి శ్రీపాదరావు బాటలో నడుస్తూ తండ్రికి తగ్గ తనయునిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని చెప్పారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ శ్రీధర్ బాబు రాష్ట్ర ఏర్పాటుకు ముందు మంత్రిగా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవ చేసేందుకు భగవంతుడు ఆయనకు మరెన్నో గొప్ప పదవులు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని చెప్పారు.

ఎస్ ఆర్ ఆర్ కాలేజీ గ్రౌండ్ లో కాంగ్రెస్ నేత వీర దేవేందర్ ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ తో కలిసి కేక్ కట్ చేసి రాగి జవా పంపిణీ చేశారు, అంబేద్కర్ స్టేడియంలో గుడిపాటి రమణ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియం వాకర్స్ కేక్ కట్ చేశారు. పాలిటెక్నిక్ వెటర్నరీ కాలేజీ గ్రౌండ్ లో స్థానిక కార్పొరేటర్ వరాల నర్సింగం తో కలిసి వెటర్నరీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు, కార్పొరేటర్ పడిశెట్టి వసంత భూమయ్య ఆధ్వర్యంలో కోతిరాంపూర్ లోని లోని గిద్దెపెరుమాళ్ల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సీ సెల్ నాయకులు జీడి రమేష్ ఆధ్వర్యంలో కోర్ట్ సర్కిల్ లో కేక్ కట్ చేశారు, గాంధీ రోడ్డులోని వృద్ధులు వికలాంగుల ఆశ్రమంలో అసంపల్లి వాసు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు, కరీంనగర్ బస్టాండ్ ఎదుట ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు పోతారపు సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణి చేశారు, మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో కరీముల్లాషా దర్గలో మైనారిటీలు ప్రత్యేక ప్రార్థనలు చేసి పూల చదర్ సమర్పించారు, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నాగుల సతీష్ ఆధ్వర్యంలో కమన్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మైనారిటీ వైస్ చైర్మన్ కలియుముద్దీన్ ఆధ్వర్యంలో కశ్మీర్ గడ్డలోని రైతు బజార్ వద్ద కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు ఆకార పు భాస్కర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, చర్ల పద్మ, కొట్టే ప్రభాకర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, నిహాల్, దిండిగాల మధు, వెల్పుల వెంకటేష్, గోపు మల్లారెడ్డి, కంరుద్దీన్ బషీరుద్దీన్, గంగుల దిలీప్, అమీర్, అబ్దుల్ బారి, ఫజల్, మాదాసు శ్రీని వాస్, బొబ్బిలి విక్టర్, కుంభాల రాజ కుమార్, జొన్నల రమేష్, షబానా, వరదాల లింగమూర్తి, మూల కృష్ణారెడ్డి, హస్త పురం రమేష్, గ్రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హస్తపురం తిరుమల, జమీల్ ఖాన్, శిల్ప, తోట అంజయ్య, మాలోతు మహాలక్ష్మి , నూనె గోపాల్ రెడ్డి, స్వప్నశ్రీ, హైమద్, అజ్మత్, కూన దామోదర్, పోరండ్ల రమేష్, లాయక్, గడప శ్రీనివాస్, జీవన్ ఆనంద్, బషీరుద్దీన్, ఖలీముద్దీన్, అంద శంకర్, జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ టెండర్ రద్దు చేయాలి



**ముద్ర, కరీంనగర్ :** కరీంనగర్ నగరపాలక సంస్థలో రూ.50 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించి 69 పనులకు సింగిల్ టెండర్ దాఖలైన అంశంపై ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సింగిల్ టెండర్‌ను రద్దు చేసి తిరిగి టెండర్లు పిలవాలని శనివారం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లు సిండికేట్‌గా మారి పోటీని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం చేసుకుని టెండర్ ప్రక్రియపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సింగిల్ టెండర్‌కు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బోట్ల శ్యామల, తంగెళ్ల కిరణ్ కుమార్, కెమెరా బద్రినేత తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు రూ. 5.42 కోట్లు విడుదల



**మహదేవపూర్, ముద్ర:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 460 మంది మొక్కజొన్న రైతులకు మార్క్ ఫెడ్ రూ.5.42 కోట్లు విడుదల చేసినట్లు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం కాటారం మండలం రేగులగూడెంలోని రుద్ర జిన్నింగ్ మిల్, మీనాక్షి ఆగ్రో జిన్నింగ్ మిల్‌లలో జరుగుతున్న ధాన్యం దిగుమతి ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో గిట్టుబాటు ధరతో పాటు చెల్లింపులు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ధాన్యం దిగుమతులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, వారి పంటకు అమ్మకంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. హమాలీలను అందుబాటులో ఉంచి అన్‌లోడింగ్ వేగవంతం చేయాలని కోరారు. లారీల కొరత తలెత్తకుండా ఉండేందుకు ఇసుక రవాణాకు ఉపయోగించే లారీలను కూడా ధాన్యం రవాణాకు వినియోగించాలని తెలిపారు. ఈ మేరకు టీఎస్ఎండీసీ ప్రాజెక్టు అధికారి రామకృష్ణకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ధాన్యం నిల్వల కోసం రైస్ మిల్లులతో పాటు అదనంగా ఐదు ప్రాంతాల్లో గోదాములు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని వెంటనే కాంటా నిర్వహించి, ఆలస్యం చేయకుండా లారీల ద్వారా మిల్లులకు తరలించాలని ఆదేశించారు.అలాగే ధాన్యం కొనుగోలులో ట్యాబ్ ఎంట్రీలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం సేకరణ, రవాణా, నిల్వ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## మత విద్వేషాలు సృష్టించొద్దు



**ముద్ర, కోరుట్ల:**


పట్టణంలో మత విద్వేషాలు సృష్టించొద్దని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ కోరారు. శనివారం ఆయన పలువురి నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ బక్రీద్ రోజున గుర్తు తెలియని వ్యక్తులు జాతీయ రహదారిపై ఉన్న లక్ష్మీనారాయణ స్వామి ఆలయ సమీపంలో గోమాత కళేబరాలుపడవేయడం బాధాకరమన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీయడం కోసం ఇలాంటి పని చేశారన్నారు. వారిని వెంటనె శిక్షించాలన్నారు. దీని వెనుక ఎలాంటి వారున్నా సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. సమావేశం అనంతరం కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఎస్సైకి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్, కౌన్సిలర్ లు ఇందూరి తిరుమల వాసు, కలాల సాయి చందు, ఎర్ర రాజేందర్, మ్యాకల గణేష్, మడవేని నరేష్, గిన్నెల శ్రీకాంత్, తులసి కృష్ణ, బెక్కం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గడి పాఠశాలకు ప్రీ ప్రైమరీ తరగతులు మంజూరు

**ముద్ర, కోరుట్ల:**

పట్టణంలోని కల్లూరు రోడ్ లో గల ఎస్ ఆర్ ఎస్ పీ క్యాంప్ ప్రాథమిక పాఠశాల(గడి)లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం కానున్నట్లు ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు నాలుగు సంవత్సరాలు నిండిన చిన్నారులకు ప్రీప్రైమరీ తరగతిలో ప్రవేశాలు కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చిన్నారులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య అందించాలనే లక్ష్యంతో పాఠశాలలో ప్రత్యేక ప్రీ-ప్రైమరీ తరగతి గదిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిల్లల అభ్యాసానికి అనుకూలంగా తరగతి గదిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు గాలి, వెలుతురు, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భూపాలపల్లిలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**మహాదేవపూర్, ముద్ర:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో శనివారం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడులకు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ హాజరై కేక్ కట్ చేశారు. ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మొట్టెవాడ సురేష్ ఆధ్వర్యంలో అనేక మంది యువకులు రక్తదానాన్ని చేయడంతో పాటు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**జిల్లా గ్రంథాలయ సంస్థలో..**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అధ్యక్షతన రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు కేక్ కట్ చేశారు. మెంగాని అశోక్, కుమారస్వామి, గ్రంథాలయ సిబ్బంది, లైబ్రేరియన్ జీ రాణి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

**మహాదేవపూర్ లో..**

మండల కేంద్రంలోని శ్రీపాద చౌక్ వద్ద సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రధాన కూడల్లో కేతు కేక్ కట్ చేసిన అనంతరం ఆసుపత్రిలో పండ్లు పాలు పంపిణీ చేశారు.

**సింగిల్ విండో కార్యాలయంలో..**

మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘంలో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**కాళేశ్వరంలో..**

కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ మోహన్ శర్మ ఆధ్వర్యంలో కాళేశ్వరం ముక్తేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసిద్ధ మందరగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో కలికోట వరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గౌడ కుటుంబాలను ఆదుకోవాలని వినతి



**ముద్ర, కోరుట్ల;**

కోరుట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాల వల్ల భారీగా దగ్ధమైన ఈత వనాలతో జీవనాధారం కోల్పోయిన గౌడ కటుంబాలను ఆదుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శనివారం జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్, పెద్దాపూర్, కొనరావు పేట కోరుట్ల మండలం సంగెం, ఐలాపూర్, మాధాపూర్, చిన్నమెట్‌పల్లి, మోహన్‌రావుపేట్, కోరుట్ల పట్టణ పరిధి, ఇబ్రహీంపట్నం మండలం ఫకీర్ కొండాపూర్ తదితర గ్రామాల్లో తీవ్ర ఎండ ల కారణంగా జరిగిన అగ్నిప్రమాదాల్లో సుమారుగా 18,100 ఈత చెట్లు దగ్ధమయ్యాయని తెలిపారు. కలెక్టర్ స్పందించి అధికారులతో సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తాం



**ముద్ర ప్రతినిధి, నిర్మల్:**

రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని అఖిల భారత ఐక్య రైతు సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు నంది రామయ్య తెలిపారు. కనీస మద్దతు ధరల నిర్ణయంలో కేంద్రం రైతు వ్యతిరేక వాదనలను అనుసరిస్తున్నదంటూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కనీస మద్దతు ధరల జీవో ప్రతులను శనివారం దహనం చేశారు. అఖిల భారత ఐక్య రైతు సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు నంది రామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్ ప్రధాన కార్యదర్శి నూతన్ కుమార్ మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి, ఏ ఐ యూకే ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేందర్, జిల్లా కోశాధికారి చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారి విగ్రహం ఏర్పాటు చేయాలి




**బోథ్, ముద్ర:** మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహాన్ని బోథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను విశ్వ బ్రహ్మ సంఘం నాయకులు కోరారు. శనివారం నేరడి గోండ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో విశ్వ బ్రహ్మ సంఘం సభ్యులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కోసం ఆత్మాహుతికి పాల్పడిన శ్రీకాంతాచారి విగ్రహాన్ని బోథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కాగా విగ్రహ ఏర్పాటు పట్ల ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో విశ్వకర్మ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెడిచేల్మ ప్రవీణ్, మండల కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

**వృత్తి సమస్యలను పరిష్కరించండి..**

తమ వృత్తి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. వడ్రంగి వృత్తిని నమ్ముకొని జీవనాన్ని సాగిస్తున్న తమకు అటవీ శాఖ అధికారులు విధిస్తున్న నిబంధనలు ఇబ్బందికరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. టింబర్ డిపో నుండి కొనుగోలు చేస్తున్న కర్రతో మాత్రమే పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తమకు వర్క్ షాప్ అనుమతులు లేకపోవడంతో పర్మిట్ కట్టే కొనుగోలు చేసిన కూడా పనిచేయనియమని అటవీ శాఖ అధికారులు విధిస్తున్న నిబంధనలతో వృత్తి కి దూరం అవుతూ కుటుంబాల పోషణ భారంగా మారుతున్నాయన్నారు. తమ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ


**ముద్ర ప్రతినిధి, నిర్మల్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి శనివారం ప్రారంభించారు. బుధవార్ పేట మోచి సంఘంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులైన మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
ఆదివారం 31.05.2026
www.mudranews.in | @mudranews



**పెళ్లి ఖర్చులకు పూర్తిగా**
**తల్లిదండ్రులపై ఆధారపడవద్దు**

సాధ్యమైనంత వరకు స్వయంగా పొదుపు చేసిన డబ్బుతో పెళ్లి ఖర్చుల్లో భాగస్వామ్యం కావాలి. ఇది బాధ్యతా యుతమైన ఆర్థిక ఆలోచనకు నిదర్శనం.



## డీజీపీని కలిసిన కూనంనేని



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం:** తెలంగాణ రాష్ట్ర డిజిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను కొత్తగూడెం శాసనసభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ ఇతర అంశాలపై చర్చించారు. సివి ఆనంద్ పాలనలో పోలీసులు మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని రాష్ట్రంలో ప్రజలు స్వేచ్చగా జీవించాలని కూనంనేని ఆకాంక్షించారు. కూనంనేని వెంట సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా తదితరులు ఉన్నారు.

## కుక్కలు, కోతుల సమస్యను నివారించాలని బీఆర్ఎస్ ఆందోళన



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భువనగిరి పట్టణంలో కుక్కలు, కోతుల బారి నుండి కాపాడాలని బీఆర్ఎస్, మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తారకరామ నగర్ లో ఒక బాబు కన్ను కోల్పోవడం జరిగిందని, శుక్రవారం హౌసింగ్ బోర్డు కాలనీలో చిన్న బాబు తీవ్ర గాయాల పాలు కావడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు వీధి కుక్కల మీద ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ భువనగిరి పట్టణంలోని 35వార్డులలో కుక్కలను, కోతులను వెంటనే పట్టుకోవాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. భువనగిరి పట్టణంలో మెప్మా విభాగంలో భారీ అవినీతి జరిగిందని చాలా రోజులుగా ఆరోపణలు వస్తున్న మున్సిపల్ కార్యాలయం నుండి ఇప్పటి వరకు సమాచారం లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తరపున రానున్న రోజులలో పోరాటం చేస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు చెన్న స్వాతి, నగేష్, రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, పెంట నర్సింహా, అజీమ్, చెన్న మహేష్, తాడేం రాజశేఖర్, శ్రీను, బిక్షపతి, వెంకటేష్ పాల్గొన్నారు.

## అమరుల వారోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ప్రజాస్వామిక తెలంగాణకై పోరాడుదామని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి కావలి యాదయ్య, జిల్లా అధ్యక్షులు కాశపాక మహేష్, జిల్లా కార్యదర్శి రాసాల నర్సింహాలు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని అమరుల స్తూపం వద్ద ప్రజాస్వామిక తెలంగాణ అమరుల వారోత్సవాల కరపత్ర ఆవిష్కరణ చేశారు. జూన్ 2న హైదరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ అమరుల వారోత్సవాల సభలో ప్రజలు ప్రజాస్వామ్య వాదులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షుడు రాపోలు పవన్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ సామ మల్లారెడ్డి, బత్తుల సిద్దేశ్వర్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మైలారం సత్తయ్య, రాసాల బాలస్వామి, చిక్కుల కరుణాకర్, షేక్ అమీద్ పాషా, రాసాల దయాకర్, బాల నరసయ్య, కుకుట్ల శ్రీశైలం, ముక్క జాగ్రుత్, శివ పాల్గొన్నారు.

## ఘనంగా సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవం



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** కార్మికుల హక్కుల సాధనలో సిఐటియు పోరాటాలు చిరస్మరణీయమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ అన్నారు. శనివారం సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఇండస్ట్రియల్ ఏరియాలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత వంటి అనేక హక్కులు కార్మిక ఉద్యమాల ఫలితంగానే సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భువనగిరి పట్టణ కన్వీనర్ గంధమల్ల మాతయ్య, సరస్వతి గ్యాస్ నాయకులు ఆనగంటి వెంకటేష్, మల్లారెడ్డి, కొలుపుల నాగరాజు, ఎల్లేష్, శంకర్, వివిధ యూనియన్ల నాయకులు, కార్మికులు, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబ సలహా కేంద్రం ప్రారంభం



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి:** కుటుంబ సలహా కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్ అన్నారు. శనివారం డిఆర్ డిఎ–సెర్ప్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రం (జెండర్ రిసోర్స్ సెంటర్)ను మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కుటుంబ సమస్యలు, మహిళల హక్కులు, లింగ వివక్ష, గృహ హింస, ఆరోగ్యం, పోషకాహారంపై ఉచితంగా న్యాయ, మానసిక సలహాలు అందించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మండల స్థాయి సోషల్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కేంద్రం పనిచేస్తుందని, బాధితులు నేరుగా వచ్చి సేవలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ యాసిన్, జడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, ఎంపీడీవో దినకర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రసాల శిరీష, కార్యదర్శి ఏదునూరి వాణి, కోశాధికారి కవిత, ఏపీఎం పాశికంటి మల్లేశం, సీసీలు అఫ్సర్, అలివేలు, మల్లేష్, కవిత, అకౌంటెంట్ పుష్ప, GRC సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు చొక్కా కుమారి, తిరుమల, సత్యలక్ష్మి , అంజమ్మ, మౌనిక, కవిత పాల్గొన్నారు.

### పెట్రో ధరల పెరుగుదలకు నిరసనగా

## ప్రభుత్వ విప్ సైకిల్ యాత్ర



**తుర్కపల్లి, ముద్ర:** పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా సైకిల్ యాత్రను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణం నుండి తుర్కపల్లి మండల కేంద్రం వరకు పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా సైకిల్ యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలపై పెరుగుతున్న ఇంధన భారాన్ని తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపురం నుండి తుర్కపల్లి మండలం దత్తాయపల్లి, వెంకటాపురం గ్రామాల మీదుగా తుర్కపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం నిలువలు అధికంగా ఉండటం లారీల సమస్య రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని పరిశీలించారు. దాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని జూన్ రెండవ తేదీ వరకు ఏ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కనిపిస్తే అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెంటనే లారీలను ఏర్పాటు చేసి దాన్యం గోదాములకు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. అమాలీ కార్మికులను ఇతర ప్రాంతాల నుండి తుర్కపల్లి మండలానికి తరలించి దాన్యం లోడింగ్ పనులు ఇగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. వెంకటాపురం గ్రామ సమీపంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ కు నాలుగు నుండి ఐదు చోట్ల లీకేజీలు ఉన్న విషయాన్ని గుర్తించారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కతో ఫోన్లో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించారు .ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వృధా అవుతున్న నీటిని అరికట్టేందుకు వెంటనే మరమ్మత్తు పనులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి సీతక్క తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీచేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ప్రజలు తమ గ్రామాల్లో ఉన్న పలు సమస్యలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను త్రికరణ పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ,సర్పంచులు జేరిపోతుల కరుణాకర్, కర్రే మాధవి కరుణాకర్ గౌడ్ ,సోమల వెంకటేశం, గుగులోతు ధూప్సింగు నాయక్ ,భుక్య రాజారాం నాయక్ ,ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, నాయకులు దేవరుప్పల ఐలయ్య ,ధనావత్ భాస్కర్ నాయక్, దొమ్మాట బాబు, బానోతు వీరన్న నాయక్ ,బోరెడ్డి మహిపాల్ రెడ్డి,దొనికేన వెంకటేష్ యాదవ్, గడ్డమీది నిఖిల్ గౌడ్, ఎరుకల వెంకటేష్ గౌడ్, బాలు యాదవ్ , అరిగె మైపాల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పెంచిన ధరలు తగ్గించాలని మాస్‌లైన్ నిరసన




**ముద్ర ప్రతినిధి, ఖమ్మం:** కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన ప్రదర్శన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వరరావు. మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ , నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నా ఇంధన ధరలు పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే పెట్రోల్, డీజిల్ , గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎస్.ఐ.ఆర్ పేరుతో తమ పార్టీని వ్యతిరేకిస్తున్న వారి ఓటు హక్కును కాలరాసే కుట్రలు చేయడం బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం మానుకోవాలన్నారు. వెంటనే ఎస్.ఐ.ఆర్ ను రద్దు చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికే భారత ఆర్థిక రంగాన్ని, ప్రజల జీవన స్థితిగతులను చిన్నాభిన్నం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని హితవు పలికారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు పై తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివై పుల్లయ్య , జి రామయ్య, ఆవుల అశోక్, బందెల వెంకయ్య, మలీదు నాగేశ్వరరావు , శిరోమణి , ఝాన్సీ, శోభ తదితరులు పాల్గొన్నారు.


## విద్యా పరిరక్షణ కమిటీ ధర్నా

**గోడ పత్రికలు, కరపత్రాల ఆవిష్కరణ**



**ముద్ర ప్రతినిధి, సూర్యాపేట:** రోజురోజుకు కుంచించుకు పోతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని విద్యారంగ ప్రైవేటీకరణ కార్పొరేటీకరణను నియంత్రించాలని జూన్ 5వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిర పార్క్ వరకు జరిగే ర్యాలీ మరియు ధర్నాను జయప్రదం చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య, టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పాని కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు . విద్యా పరిరక్షణ కమిటీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ ఉమర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్నలతో కలిసి వారు సూర్యాపేట లో కరపత్రము మరియు గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పదేళ్ల కాలంలో నిర్లక్ష్యం చేయబడ్డ విద్యారంగం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో కూడా సమగ్ర విద్యాభివృద్ధి కొరకు చర్యలు చేపట్టిన దాఖలాలు కనబడడం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులను కేటాయించి, ఖాళీలను భర్తీ చేసి ,మౌలిక వసతులు కల్పించాల్సింది పోయి, కొంతమంది విద్యార్థులకు మేలు చేసే విధంగా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ,స్కిల్ యూనివర్సిటీ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వంటి ఆకర్షణీయమైన పేర్లతో నూతన విద్యాలయాలను స్థాపించడం సరికాదన్నారు. ఈ విధమైనటువంటి విద్యారంగ విభజన ద్వారా సమాజంలో అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ విధానాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ విద్యా రంగం పూర్తిగా కుంచించుకు పోయి ,ప్రైవేటు కార్పొరేట్ విద్యారంగం పెరిగే ప్రమాదం ఉందన్నారు. దీని ద్వారా బడుగు బలహీన వర్గాలకు, పేదలకు విద్య అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై జూన్ 5వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర ఉద్యమ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించిన విధంగా విద్యారంగానికి కనీసం గా 15% నిధులు కేటాయించాలని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు కళాశాలలు విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థాపన యత్నాలను విరమించుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమి రెసిడెన్షియల్ గా మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి బిక్షం, డిటిఎఫ్ నాయకులు బొల్లెద్దు వెంకటేశ్వరరావు ,కొచ్చర్ల వేణు, మున్నూరు నాగన్న, నకిరేకంటి వెంకన్న,బి దేవేందర్,ఏ రాంసింగ్, బి క్రాంతి కుమార్ , ఫజల్ అబ్ ఖాన్ , ఎం.డి సాహెబ్ అలీ,దామల్ల వెంకన్న, వి సైదులు, ఐ యాదగిరి, జె అబ్రహం, కెనడి ,టిపిటిఎఫ్ నాయకులు శిరగాని యాకయ్య, శీను, పి వై ఎల్ బాధ్యులు రవి, పి డి ఎస్ యు విద్యార్థి సంఘ నాయకులు ఎర్రా అఖిల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పాండు



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉ పాధ్య క్షులుగా దాసరి పాండు ఎ న్నిక య్యారు. శనివారం జనగాం జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 4వ మహాసభ గ్లోరి ఫంక్షన్ హాల్ జరగగా ఈ మహాసభలో ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ యా దాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న దాసరి పాండు ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా రైస్ మిల్ గోదాము మార్కెట్ గ్రామీణ హమాలీ రైల్వే తదితర హమాలీ కార్మికులుగా పనిచేస్తున్న హమాలి కార్మికుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నాయని హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అ నేక పోరాటాలు నిర్వహిస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.

### విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడమే

## మాక్ పార్లమెంట్ నిర్వహణ ఉద్దేశ్యం

**అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**




**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యంగా మాక్ పార్లమెంట్ నిర్వహణ ఉద్దేశ్యం అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ – గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్నేహ సంఘాల సభ్యుల మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హక్కులు, బాలికల భద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, సామాజిక సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన బాలికలు సభాపతి, మంత్రులు, ప్రతిపక్ష సభ్యులు, ప్రజాప్రతినిధుల పాత్రలను పోషించారు. సభా నిర్వహణ, చర్చలు, ప్రశ్నోత్తరాల ద్వారా తమ ఆలోచనలను ధైర్యంగా వ్యక్తపరిచారు. మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలికల భద్రత, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, పోషకాహారం, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ యుక్త వయసు బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందే ఈ స్నేహ సంఘాలు అని, ప్రతి గ్రామ పంచాయతీలో ఈ సంఘాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ అధికారి నర్సింహారావు, అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్, డి ప్యూటీ సీ ఈ ఓ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరిగడ్డి వాము దగ్ధం

**ముద్ర, తుంగతుర్తి:** బలంగా వీచిన ఈదురు గాలులకు స్తంభం పైన ఉన్న కరెంటు వైర్లు ఒకదానికి ఒకటి తగిలి మంటలు చెల్లరేగడంతో వరిగడ్డి మోపులు దగ్ధమైన సంఘ టన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది, మండల కేంద్రానికి చెందిన షేక్ మీరా సాబ్ ఇటీవల తనకున్న నాలుగు ఎకరాలలో వరి సాగు చేశాడు. వరి కోసినానంతరము గడ్డి మోపులను తన వ్యవసాయ క్షేత్రంలో నిలువ చేశాడు. శనివారం సాయంత్రం బలంగా వీచిన గాలులకు కరెం టు స్తంభం పై ఉన్న తీగలు ఒకదానికి ఒకటి తగిలి మంటలు చెలరేగడంతో పక్కనే ఉన్న వరిగడ్డి వాముకు వ్యాపించడంతో మంటలు చెలరేగాయి దీంతో వరిగడ్డి వాము పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. రూ.40 వేల విలువ గల గడ్డి దగ్ధమైందని బాధితుడు వాపోయాడు. తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబు సంఘటన స్థలానికి చేరుకుని మాట్లాడుతూ తుంగతుర్తిలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

సమగ్ర సమాచార పత్రిక

# ముద్ర

ఆదివారం 31.05.2026

www.mudranews.in | @mudranews

8 పశ్చిమ తెలంగాణ

మెదక్, నిజామాబాద్

Medak, Nizamabad


**పెళ్లి నిర్ణయం పూర్తిగా వ్యక్తిగతంగా తీసుకోండి:**



వయసు లేదా సామాజిక ఒత్తిళ్ల కార ణంగా కాకుండా మానసి కంగా, ఆర్థికంగా సిద్ధ మైన తర్వాతే వివాహం గురించి నిర్ణయం తీసు కోవాలి. గౌరవం, ప్రోత్సాహం లభించే బంధమే దాంపత్యానికి పునాది.

# పర్యాటక ప్రాంతాలకు పూర్వ వైభవం..

**- కలెక్టర్ ప్రతిమా సింగ్**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** జిల్లాలోని పురాతన పర్యాటక ప్రదేశాలకు పూర్వ వైభవం సంతరించుకునేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మెదక్ పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై డెక్కన్ టెరైన్ స్వచ్ఛంద సంస్థ, మీర్ ఖాన్ సభ్యులు ఈడియం సందీప్, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పర్యాటక ప్రాంతాలను సందర్శించిన అనుభవాలను కలెక్టర్ తెలుసుకున్నారు. పర్యాటక ప్రాంతాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా వసతులు కల్పనపై చర్చించారు. అంతకుముందు మెదక్ టూరిజం ప్రాంతాల చరిత్ర ఆనవాళ్లకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈడియం సందీప్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ రామచంద్ర రాజు, డెక్కన్ టెరైన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మీర్ ఖాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**త్వరిత గతిన భూ సేకరణ..**

త్వరిత గతిన భూ సేకరణ జరగాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్ మధు, డిప్యూటీ జోనల్ మేనేజర్ శ్రావణి, మేనేజర్ శ్రీవాణి, జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ సంగీతలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం పెండింగ్‌లో ఉన్న భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారులకు, టీజీఐఐసీ జోనల్ మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

**3,05,018 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు..**

ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 64,493 మంది రైతుల నుంచి 3,05,018 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. అందులో 47, 463 రైతులకు 512,87 కోట్ల రూపాయలను ఖాతాల్లో జమ చేశామన్నారు. చివరి గింజ వరకు కొంటామన్నారు.

## అంగన్ వాడీలను సద్వినియోగం చేసుకోవాలి




**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట :** అంగన్ వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకో వాలని డీ డబ్ల్యూఓ శారద కోరారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం సిద్దిపేటలో ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అమ్మ మాట అంగన్ వాడీ బాట ర్యాలీని డీ డబ్ల్యూఓ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక ఐసీడీ ఎస్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టులో అంగన్ వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను కేంద్రాలకు తీసుకువచ్చేలా చూడాలని టీచర్లకు సూచించారు. పౌష్టికాహారంపై గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల వైపు కాకుండా ప్రభుత్వ విద్యను బలోపితం చేయడానికి తల్లిదండ్రులు ముందుండాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ సూపరెంటెండ్ సుమలత, అర్బన్ ఎంపీడీవో మార్టిన్ లూథర్, పోషణ్ అభియాన్ అధికారి శ్రీనివాస్, ఏ సీడీపీఓ తంజిమ్ సుల్తానా, రూరల్ మండల కార్యాలయం అధికారి జయరామరాజు, అర్బన్ ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీరామ్ రెడ్డి, ఉమెన్ హబ్ కోఆర్డినేటర్ శ్వేత, సెక్టార్ పరిధిలోని సూపర్వైజర్లు, అంగన్ వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట:** పట్టణంలో శనివారం కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి, వంగరి నాగరాజ్ పలువురు నాయకులతో కలిసి పట్టణంలోని వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేటలోని ప్రభుత్వ హాస్పిటల్, ఓల్డ్ ఏజ్ హోమ్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అతిక్ ఫౌండేషన్ గాడి పల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర రోగులకు, అభయ జ్యోతి ఫౌండేషన్ దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేర్యాల సత్యనారాయణ. సందీప్ రెడ్డి, సామల సంతోష్, మల్లేశం, విజయ్, పద్మ, రాజక్కపేట బాల్ రెడ్డి, బిజ్జగిరి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్



**ముద్ర ప్రతినిధి, మెదక్:** విద్యార్థులే స్పీకర్, మంత్రులు, ప్రతిపక్ష నాయకులు, పార్లమెంట్ సభ్యులుగా వ్యవహరించారు. అనేక అంశాలపై ప్రశ్నలు, సమాధానాలు, చర్చలు ఆకట్టుకున్నాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యంగా మాక్ పార్లమెంట్ నిర్వహించారు. శనివారం కలెక్టరేట్ లో బాలల హక్కులు, బాలికల భద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, సామాజిక సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ – గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్నేహ సంఘాల సభ్యులు మాక్ పార్లమెంట్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన బాలికలు సభాపతి, మంత్రులు, ప్రతిపక్ష సభ్యులు, ప్రజా ప్రతినిధుల పాత్రలను పోషిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా నిర్వహించారు. సభా నిర్వహణ, చర్చలు, ప్రశ్నోత్తరాల ద్వారా తమ ఆలోచనలను ధైర్యంగా వ్యక్తపరిచారు. మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలికల భద్రత, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, పోషకాహారం, తాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్యాభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించాలని, పాఠశాలల్లో పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సురక్షిత వాతావరణం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు బాల కార్మిక చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని విద్యార్థులు కోరారు. ప్రతి బాలుడు విద్యను పొందే హక్కు కలిగి ఉన్నందున చిన్నారులను పనుల్లో నిమగ్నం చేయకుండా పాఠశాలల్లో చేర్పించేందుకు సమాజం బాధ్యత వహించాలని అభిప్రాయపడ్డారు.

బాలికల భద్రతకు సంబంధించి పోక్సో చట్టం, సైబర్ నేరాల నివారణ, గుడ్ టచ్–బ్యాడ్ టచ్, మహిళా హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వంటి అంశాలపై మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ వేధింపులు లేదా మోసాలు ఎదురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్‌ను సంప్రదించాలన్నారు.

**పూర్తి అవగాహన కోసం: కలెక్టర్**

కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ బాలికలు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యుక్త వయసు బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందే ఈ స్నేహ సంఘాలు అని, ప్రతి గ్రామ పంచాయతీలో ఈ సంఘాలు ఏర్పాటు అయ్యాయన్నారు. విద్యార్థుల్లో మంచి నడవడి, నైతిక విలువలు, పరస్పర గౌరవ భావన పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బాలికలు విద్య, ఆరోగ్యం, భద్రతతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 14 వేల మంది నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా తీర్చిదిద్దారని అన్నారు.

ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికల భద్రతకు సంబంధించిన చట్టాలు, సైబర్ భద్రత, స్టాకింగ్ వంటి నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్డీఓ శ్రీనివాస్ రావు, అదనపు డీఆర్డీఓ సరస్వతి, డీఎస్పీ ప్రసన్నకుమార్, డీడబ్ల్యూఓ హేమా భార్గవి, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను పట్టించుకోని ప్రభుత్వం

**- ఎమ్మెల్యే హరీశ్ రావు**




**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పట్టించుకోవడం లేదని స్థానిక ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. శనివారం సిద్దిపేట రెడ్డి సంఘంలో ఏర్పాటు చేసిన డీఈఓ శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్షతో మన ఊరు – మన బడి కార్యక్రమాన్ని అర్ధాంతరంగా నిలిపివేసి బడుల అభివృద్ధిని కుంటుపరిచారన్నారు. పెండింగ్ బిల్లులు, డీఏలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉపాధ్యాయులను తీవ్ర ఆర్థిక క్షోభకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే కేవలం ముగ్గురే రెగ్యులర్ డీఈఓలు ఉన్నారన్నారు. 30 చోట్ల పోస్టులు ఖాళీగా పెట్టి విద్యా వ్యవస్థను ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. అదనపు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జడ్పీ సీఈఓలు, ఐఏఎస్ అధికారులకు డీఈఓ బాధ్యతలు అప్పగించడం వల్ల వారు విద్యపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారని తెలిపారా. తక్షణమే రెగ్యులర్ డీఈఓలను నియమించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో స్కావెంజర్ల బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో ఆ భారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై పడుతోందన్నారు.

## ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



**ముద్ర ప్రతినిధి, మెదక్:** పట్టణంలో శనివారం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . కార్మికుల ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత వంటి అనేక హక్కులు కార్మిక ఉద్యమాల ఫలితంగానే సాధ్యమయ్యాయని తెలిపారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. మున్సిపల్ కార్మికులు నాగరాజు, ఏసు, బద్రీ, బాల్ రాజ్, మహేష్, మురళీ, ఎల్లవ్వ, ఉషవ్వ, నాగరాణి, బాలు, అనిత, బాలమణి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



**ముద్ర ప్రతినిధి, మెదక్:** ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. శనివారం చిలప్ చెడ్ మండలంలోని గౌతపూర్ గ్రామ శివారులో దక్కన్ ఆగ్రో రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోదాంను సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మరింత మంది హమాలీలను పెంచాలని సూచించారు. తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని నర్సాపూర్ లో రెండు గోదాములకు పంపిస్తామని, మిగతావన్నీ ఆగ్రో దక్కన్ గోదాంలోనే ధాన్యం బస్తాలను ఖాళీ చేసి ఇచ్చేస్తామన్నారు. లేబర్ ను పెంచి తొందరగా లారీలు, ట్రాక్టర్ లో ఉన్న ధాన్యాన్ని దించుకోవాలని ఇంచార్జి తహసీల్దార్ జహీర్ ను ఆదేశించారు.

## కార్మిక వర్గ ఐక్యతే సీఐటీయూ లక్ష్యం



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట:** కార్మిక వర్గ ఐక్యతే సీఐటీయూ లక్ష్యమని రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి అన్నారు. శనివారం పట్టణంలో సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఐటీయూ 1970లో ఐక్యత పోరాటం అనే నినాదంతో ఏర్పడి దేశంలో కార్మిక వర్గం కోసం అనేక పోరాటాలు నిర్వహించినటువంటి చరిత్ర ఉందన్నారు. అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడిందన్నారు. నూతన సరళీకృత ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఎప్పటికప్పుడు స్పందిస్తోందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ప్రమాదాలు సంభవించినప్పుడు వారికి నష్టపరిహారం కూడా కల్పించాలని తదితర అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించిన ఘనత సీఐటీయూదన్నారు. వీటితోపాటు సంఘటిత, అసంఘటిత పరిశ్రమ రంగ కార్మికుల కోసం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. కార్మిక వర్గానికి హాని కలిగించే నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని పెద్ద ఎత్తున పోరాడామన్నారు. భవిష్యత్తులో కూడా కార్మిక వర్గ హక్కుల కోసం ఐక్యత పోరాటం నినాదంతో విశాల ఉద్యమాలు నిర్వహించి హక్కులు కాపాడడానికి ముందు బాగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కాట మధు, నాయకులు కర్ణాకర్, శ్రావణ్, రాం రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయలలో పల్లకీ సేవ



**ముద్ర ప్రతినిధి, మెదక్:** ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధిలో శనివారం సాయంత్రం పౌర్ణమి పురస్కరించుకొని అమ్మవారి పల్లకీ సేవ నిర్వహించారు. అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి ఆలయం నుంచి రాజగోపురం మీదుగా సేవ జరిపారు. వన దుర్గ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.


Printed and published by Executive Director Aliminati Indra Reddy, on behalf of M/s Networth Media Private Limited. Printed at Colour Dot Graphics, Ali cafe X Road, Amberpet, Hyderabad–500013.Published at H. No. 6–3–569/2, unit 4A Fourth Floor, Kamadhenu, Rockdale compound, Somajiguda, Hyderabad–500082. Editor: Y. Narender Reddy. RNI No: TELTEL/2013/50413. email: mudradaily@gmail.com